గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 223, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శనివారం - 21 - సెప్టెంబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### భారీ ఎత్తున జీమెయిల్ అకౌంట్లను
## తొలగించనున్న గూగుల్

ఇన్ యాక్టివ్ జీ మెయిల్ అకౌంట్‌లపై గూగుల్ కీలక నిర్ణయం

సర్వర్‌కు భారం అవుతున్న నేపథ్యంలో ఇన్‌యాక్టివ్ జీ మెయిల్ అకౌంట్‌ల తొలగింపునకు చర్యలు



2

### 41 రోజుల తర్వాత ఆగిన
## కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన

కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన విరమణ.. కీలక ప్రకటన!

శనివారం నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని ప్రకటన

బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం విద్యార్థుల నిర్ణయం


2

## రాహుల్‌కు పెరుగుతున్న ఆదరణ

హరియాణా కాంగ్రెస్ పార్టీదే..

ప్రతి మూడు స్థానాలకు రెండింటిలో బీజేపీకి ఓటమే

కేకే సర్వే కిరణ్ వెల్లడి


2

### ఐదేళ్లు నిరభ్యంతరంగా ఈ మహాపాపం కొనసాగింది


2లో

తిరుమల లడ్డూ వివాదంపై రమణ దీక్షితులు ఏమన్నారంటే..!

తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడి

కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని ఆవేదన


2

## జమిలి ఎన్నికల నిర్వహణకు కమిటీ

- త్వరలో కేంద్రం ఏర్పాటు చేస్తుంది
- 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది
- జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే సహకరిస్తాయనే విశ్వాసం తనకుంది
- లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటే

### పట్టాలు ముఖ్యం కాదు..
# నైపుణ్యం కావాలి

- స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వాములు కండి
- యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పనకు తోడ్పడండి
- కంపెనీలు, పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ పిలుపు
- ఇకపై యూనివర్సిటీ బాధ్యత ఆనంద్ మహీంద్రా చూస్తారని వెల్లడి
- సచివాలయంలో పారిశ్రామికవేత్తలు, వర్సిటీ బోర్డు సభ్యులతో భేటీ




హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలతో పాటు పారిశ్రామికవేత్తలు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. సీఎం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మిగతా..2లో

### తెలంగాణలో రుణ మాఫీ పేరుతో
## రైతులకు కాంగ్రెస్ టోకరా

- దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నది
- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచింది
- కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదు... ఇవాళ కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించింది



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు, అసత్యాలేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో రైతు రుణాలను మాఫీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసిందని చెప్పారు. దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. మిగతా..2లో

## బెంగాల్ వరదల వెనుక కుట్ర



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం మమతా బెనర్జీ పర్యటించారు. ఈ వరదల వెనుక కేంద్రం కుట్ర ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో విఫలమైందని.. అందువల్లే బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరదలు సంభవించాయని ఆరోపించారు. మానవ ప్రమేయంతో వచ్చిన ఈ వరదలకు డీవీసీనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఝార?ండ్ -బెంగాల్ సరిహద్దులో మైథాన్, పంచేత్‌ల వద్ద డీవీసీ డ్యామ్‌లు ఉండగా.. డీవీసీ ఈ ఏడాది 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడమే తాజా పరిస్థితికి కారణమని ఆమె ఆరోపించారు. గురువారం పశ్చిమ మేదినీపుర్ జిల్లాలోని పష్కురా వద్ద వరద పరిస్థితులను పరిశీలించిన దీదీ.. డీవీసీతో అన్ని సంబంధాలను తెంచుకుంటామని హెచ్చరించారు. వరదలతో నష్టపోయిన వారందరికీ తగిన సహాయ సామగ్రి అందించేలా అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు.


### తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు
## చిన్న విషయం కాదు

వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...

సజ్జల, విజయసాయిరెడ్డి కూడా వైసీపీలో ఉండరు

తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

జగన్ హయాం నాటి కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని షర్మిల



తిరుపతి: ముఖ్యమంత్రిగా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని... జగన్ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మిగతా..2లో

## కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ శుభవార్త.. అక్టోబర్ 2 నుంచి ప్రక్రియ



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందజేశారు. చాలా రోజుల నుంచి ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణకు ముహూర్తం ఖరారు చేశారు. గురువారం రోజున సచివాలయంలో జరిగిన సమావేశంలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల అంశంపై రేవంత్ రెడ్డి చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను అక్టోబర్ మొదటివారంలో తీసుకొని నెల చివరి వరకు అర్హుల జాబితాను ఫైనల్ చేసి కార్డులని లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అయితే ఈ అంశంపైన త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోసారి సమీక్షించి విధి విధానాలు ఫైనల్ చేయడంతో పాటుగా ఎప్పటి వరకు రేషన్ కార్డులను జారీ చేయాలన్నది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### తిరుమల లడ్డూ వివాదం..
# వెంటనే నివేదిక ఇవ్వాలి

అమరావతి: శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారధితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఈ రోజు సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదేఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు.



చంద్రబాబుతో మాట్లాడిన కేంద్రమంత్రి నడ్డా..

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

### ఒకరి తరువాత
## మరొకరు ...?



- పార్టీకి సీనియర్ల షాక్, జగన్ అలర్ట్ – తాజా నిర్ణయం..!!
- ముఖ్య నేతలతో వరుస సమావేశాలు
- ఉత్తరాంధ్ర జిల్లాలకు కొత్త అధ్యక్షులను జగన్ ఖరారు
- కూటమి ప్రభుత్వం నుంచి రాజకీయంగా వస్తున్న ఆరోపణల పైనా చర్చలు
- జగన్ కు సన్నిహిత నేతలుగా పేరున్న వారు పార్టీకి గుడ్ బై

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



### భారీ ఎత్తున జీమెయిల్ అకౌంట్లను

# తొలగించనున్న గూగుల్

హైదరాబాద్: గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇన్ యాక్టివ్‌గా ఉన్న లక్షలాది జీ మెయిల్ అకౌంట్‌లను తొలగించాలని ఇప్పటికే నిర్ణయించింది. ఇన్ యాక్టివ్ మెయిల్ ఐడీల కారణంగా సర్వర్‌పై భారం పడుతున్న నేపథ్యంలో గూగుల్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే దీనికి గానూ సెప్టెంబర్ 20 వరకు గడువు ఇచ్చింది. ఈ లోగా అవసరం ఉన్న మెయిల్ ఐడీలను యూజర్లు యాక్టివ్ చేసుకోవాలని లేకపోతే డిలీట్ చేయనున్నట్లు వెల్లడించింది. యూజర్లు తమ జీ మెయిల్ అకౌంట్‌లు యాక్టివ్ గా ఉండాలంటే సెప్టెంబర్ 20 (నేటి) లోగా మెయిల్ లాగిన్ చేసి వచ్చిన మెయిల్స్‌ను చదవడం.. ఎవరికో ఒకరికి మెయిల్ చేసినా ఆ జీ మెయిల్ అకౌంట్ యాక్టివ్ అవుతుంది. లేకపోతే ఆటోమేటిక్‌గా జీ మెయిల్ డిలీట్ అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా 1.5 బిలియన్ల మంది జీ మెయిల్‌ని వినియోగిస్తున్నారు. పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ల వినియోగం నేపథ్యంలో జీ మెయిల్ అకౌంట్ కూడా తప్పనిసరిగా మారింది. విద్యార్థులు మొదలు కొని సంస్థలు, వ్యాపార వేత్తలకు తప్పనిసరిగా జీ మెయిల్ అకౌంట్‌లను వినియోగిస్తున్నారు. అయితే చాలా మంది ఏదో అవసరం కోసం జీ మెయిల్ అకౌంట్‌లను ఓపెన్ చేసి ఆ తర్వాత మెయిల్ ఐడీ, పాస్ వర్డ్ మరిచిపోతున్నారు. మరల అవసరమైన సందర్భాల్లో కొత్త అకౌంట్‌లను క్రియేట్ చేసుకుంటున్నారు. దీంతో ఇన్ యాక్టివ్ జీ మెయిల్ అకౌంట్లు ఎక్కువ అయ్యాయి. దీంతో గూగుల్ ఇన్‌యాక్టివ్ అకౌంట్‌లను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. గూగుల్ తీసుకున్న నిర్ణయంతో ఎన్ని వేల మంది తమ జీ మెయిల్ అకౌంట్ లను పునరుద్ధరించుకుంటారో, ఎన్ని జీ మెయిల్ అకౌంట్ లు మూసివేత (డిలీట్) కు గురవుతాయో వేచి చూడాలి.

## 41 రోజుల తర్వాత ఆగిన కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన


కోల్‌కతా : కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన ఆర్‌జీ కర్ వైద్య విద్యార్థులు 41 రోజుల తర్వాత ఆందోళన విరమించారు. రేపటి (శనివారం) నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని తెలిపారు. బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం వైద్య విద్యార్థులు ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం మమతా బెనర్జీతో వారి చర్చలు సఫలం కావడంతో విద్యార్థులు నిరసనలను విరమిస్తున్నట్లు ప్రకటించారు. వారి పలు డిమాండ్లకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీనిలో భాగంగా కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను తప్పించి ఆయన స్థానంలో మనోజ్ కుమార్ వర్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెల్త్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలగించడం జరిగింది. ఇక వైద్య విద్యార్థులు రెండో దఫాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో బుధవారం భేటీ అయ్యారు. అనంతరం తమ ఆందోళన విరమణ ప్రకటన చేశారు. "మా నిరసన విరమిస్తున్నాం. ఈ కేసును త్వరగా విచారించాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం సీబీఐ ఆఫీస్‌కు ర్యాలీ చేపడుతున్నాం. వరదల కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. రోగులకు వైద్య సేవలు అందించడానికి శనివారం నుంచి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నాం. అత్యవసర సేవల్లో పాల్గొంటాం. అయితే, కోల్‌కతాలోని అన్ని మెడికల్ కాలేజీల వద్ద ధర్నా మంచాస్ అలాగే కొనసాగుతాయి" అని ఓ డాక్టర్ చెప్పుకొచ్చారు.

## రాహుల్‌కు పెరుగుతున్న ఆదరణ

న్యూఢిల్లీ,: ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లు గెలుస్తుందని.. వైసీపీ 11 సీట్లకే పరిమితం అవుతుందని అత్యంత కచ్చితంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచిన కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి హరియాణా ఎన్నికలపైనా తమ అంచనాలను వివరించారు. వచ్చే నెలలో జరగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. హస్తం పార్టీకి 100% విజయావకాశాలు ఉన్నాయని తమ సర్వేలో వెల్లడైనట్లు చెప్పారు. హరియాణా సహా రా బోయే మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ వందకు వంద శాతం ఓడిపోతుందని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాలలో బీజేపీని మునిగిపోతున్న టైటానిక్‌గా అభివర్ణించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కిరణ్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. హరియాణాలో పోటీ చేసే ప్రతి మూడు స్థానాల్లో బీజేపీ రెండింటిలో ఓడిపోతుందని తెలిపారు. రైతులు, జాట్‌లు ఆ పార్టీపై వ్యతిరేకంగా ఉన్నారన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కాంగ్రెసకు కలిసి రానుందని వివరించారు. హరియాణాలో కాంగ్రెసతో పొత్తు పెట్టుకోకపోవడం ఆమ్‌ఆద్మీ పార్టీకి నష్టం చేకూర్చనుందని తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్‌కు ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. హరియాణాలో బీజేపీ, కాంగ్రెస్ నేతలకు రెబల్ అభ్యర్థులు గుబులు రేపుతున్నారు. టికెట్ దక్కకపో వడంతో పలువురు ప్రముఖులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు.

### ఐదేళ్లూ నిరభ్యంతరంగా

## ఈ మహాపాపం కొనసాగింది



తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై టీటీడీ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు స్పందించారు. తిరుమలలో ఏర్పాటు చేసిన ఓ మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు టీటీడీ ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని వాపోయారు. తోటి అర్చకులెవరూ వారి వ్యక్తిగత కారణాల వల్ల ముందుకురాలేదని చెప్పారు. దీంతో గత ఐదు సంవత్సరాలు నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయిందని ఆదేదన వ్యక్తం చేశారు. నెయ్యి పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ రిపోర్టులు చూశానని రమణ దీక్షితులు తెలిపారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి ప్రసాదాల్లో వినియోగించడం అపచారమని అన్నారు. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదని చెప్పారు. తిరుమలను ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. దీనికోసం సీఎం ఎన్నో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నెయ్యిని వినియోగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని రమణదీక్షితులు చెప్పారు.

## తెలంగాణలో రుణ మాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ టోకరా

కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదని అన్నారు. ఇవాళ కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించిందని అన్నారు. విదేశీ గడ్డపై కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాషను చూస్తే బాధేస్తోందని చెప్పారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, దేశ సంస్కృతిని అవమానపరచడం వంటి దేశ వ్యతిరేక అజెండాతో ముందుకెళుతున్నారని ఆరోపించారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ వంటి వారితో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని అన్నారు. ఇవాళ దేశంలో అత్యంత అవినీతి, నిజాయితీ లేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతి కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజ కుటుంబమేనని ప్రధాని మోదీ ఆరోపించారు. అవినీతి, కుంభకోణాల్లో కాంగ్రెస్ పార్టీని మించిన వారెవరూ లేరని ప్రధాని ఎద్దేవా చేశారు.

## జమిలి ఎన్నికల నిర్వహణకు కమిటీ



న్యూఢిల్లీ: 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రనిచేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల ని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామమన్నారు. జమిలి ఎన్నికల విషయంలో కేబినెట్ నిర్ణయంపై దేశవ్యాప్తంగా చర్చకు ప్రోత్సహించడం, జమిలి ఎన్నికల నిర్వహణ అమలు కోసం కేంద్రం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే దీనికి సహకరిస్తాయనే విశ్వాసం తనకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్లపాటు ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతున్నందున.. కోడ్ అమల్లో ఉండటం తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు ప్రభుత్వాలు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ధ్వని కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌ల కారణంగా ప్రజలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమి లి ఎన్నికల ద్వారా జాతీయ అంశాలతోపాటుగా, ప్రాంతీయ సమస్యలపైనా సమానస్థాయిలో చర్చ జరుగుతుందని తెలిపారు. వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల నిరాసక్తత పెరిగి.. ఓటరుశాతం తగ్గటం స్పష్టంగా కనబడుతోందన్నారు. దీనికి జమిలి ఎన్నికలు ఓ పరిష్కారాన్ని చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల కారణంగా, దేశంలో ద్రవ్యోల్బణంలో 1.1% తగ్గుతుందని రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ పేర్కొందన్నారు.

# పట్టాలు ముఖ్యం కాదు..నైపుణ్యం కావాలి

రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్కిల్స్ యూనివర్సిటీకి బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని తెలిపారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి, 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తుందని చెప్పారు.

### పట్టాలు ముఖ్యం కాదు.. నైపుణ్యం కావాలి

డిగ్రీ, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించమని తన వద్దకు వస్తున్నారంటూ తనకు ఎదురైన కొన్ని అనుభవాలను వివరించారు. ఇదే సమయంలో పరిశ్రమలు మానవ వనరుల కొరతను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాలని, తద్వారా యువత ఉపాధికి ఢోకా ఉండదని భావించినట్లు తెలిపారు.

### ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్:

### శ్రీధర్‌బాబు

స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి పలు కీలక అంశాలను మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతోందని, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ లో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు.

### సీఎం ఆలోచనలో దార్శనికత ఉంది ఆనంద్



### మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయమైన పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని భావించడంలో దార్శనికత ఉందని అన్నారు. అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ తెలంగాణలో ఉందని, ఇక్కడి నుంచే అమెరికాకు ఎక్కువ మంది వెళుతున్నారని తెలిపారు. కాగా యూనివర్సిటీలో వచ్చే నెల దసరా పండుగ తర్వాత కోర్సులు ప్రారంభించనున్నట్లు బోర్డు తెలిపింది. ఈ సమావేశంలో బోర్డు కో చైర్మన్ శ్రీని రాజు, సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్చందానీ, ఎంఎం మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# ఒకరి తరువాత మరొకరు



అమరావతి: వైసీపీకి సీనియర్లు షాక్ ఇస్తున్నారు. ఒకరి తరువాత మరొకరు పార్టీ వీడుతున్నారు. దీంతో..పార్టీ అధినేత జగన్ అలర్ట్ అయ్యారు. ముఖ్య నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. నష్ట నివారణ చర్యలు ప్రారంభించారు. అటు కూటమి ప్రభుత్వం నుంచి రాజకీయంగా వస్తున్న ఆరోపణల పైనా చర్చలు చేస్తున్నారు. పార్టీ నేతలకు కీలక సూచనలు చేసారు.

వరుస రాజీనామాలు

వైసీపీని ముఖ్య నేతలు వీడటంతో పార్టీలో అనిశ్చితి కొనసాగుతోంది. జగన్ కు సన్నిహిత నేతలుగా పేరున్న వారు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. లిస్టులో మరి కొంత మంది ఉన్నారని ప్రచారం సాగుతోంది. దీంతో, జగన్ పార్టీ ముఖ్యులతో సమావేశాలు నిర్వహించారు. అటు పార్టీని తిరిగి యాక్టివ్ చేసే క్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. తాజాగా ఉత్తరాంధ్ర జిల్లాలకు కొత్త అధ్యక్షులను జగన్ ఖరారు చేసారు. బాలినేని పార్టీ వీడటంతో ఈ రోజు ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం కానున్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లిని ఖరారు చేసే అవకాశం ఉంది.

కొత్త అధ్యక్షులు

ఉత్తరాంధ్ర జిల్లాల నేతలతో సమావేశం తరువాత శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ధర్మాన కృష్ణదాస్ పేరు ఖరారు చేసారు. విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులుగా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులుగా శత్రుచర్ల పరీక్షిత్ రాజు పేరును జగన్ ఖరారు చేసారు. శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా తమ్మినేని సీతారాం నియమితులయ్యారు. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు, టీటీడీ మాజీ ఛైర్మన్ జగన్ తో సమావేశమయ్యారు.

తిరుమల నెయ్యి వివాదం

తిరుమల లడ్డూ ప్రసాదం పై చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పైన చర్చించారు. నాలుగేళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న తాను, భక్తుల మనోభావాలు కాపాడుకుంటూ వచ్చానని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. వెంకటేశ్వర స్వామిపై అత్యంత నమ్మకం ఉన్న హిందువుగా.. తన హయాంలో టీటీడీలో ఎలాంటి అపచారాలు, అక్రమాలు, నీచమైన కార్యక్రమాలు జరగలేదని, ఆ స్వామి వారి పాదాల చెంత కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని సుబ్బారెడ్డి ప్రకటించారు. ఇప్పుడు టీడీపీ ఒక లాబ్ రిపోర్టు ఆధారంగా నెయ్యిలో అపవిత్రమైనవి గుర్తించినట్లుగా ఆరోపిస్తోంది.

## తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు చిన్న విషయం కాదు


మొదటి పేజి తరువాయి



ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను జగన్ మోసం చేశారని విమర్శించారు. విశాఖలోని రుషికొండపై కూడా కబ్జాలు చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ తో జగన్ కు ఏమాత్రం పోలిక లేదని అన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తారని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించడం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. జగన్ హయాంలో ఎంపిక చేసిన కాంట్రాక్టర్రే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని చెప్పారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు లైట్ గా తీసుకున్నారని ప్రశ్నించారు. లడ్డూ నాణ్యతపై రిపోర్ట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా... దానిపై చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని అడిగారు. లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఆయన నిన్ననే చెప్పారని... ఈ విషయాన్ని ఇన్ని రోజులు చెప్పకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నివేదికను బయట పెట్టారా? అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు నివేదిక గురించి మాట్లారా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశంపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని షర్మిల డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై రాష్టర గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు

### అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్..



వార్ధా: కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

## అదే రోజున పార్టీ సింబల్ ఆవిష్కరణ..!

### అక్టోబర్ 27న విజయ్ దళపతి పార్టీ తొలి సమావేశం..



ఢిల్లీ: ప్రముఖ కోలీవుడ్ నటుడు దళపతి విజయ్ రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్న నటుడు.. త్వరలోనే షూటింగ్స్‌ని పూర్తి చేసి పూర్తిగా రాజకీయాల్లోకి రానున్నారు. ఈ క్రమంలో ఆయన పార్టీకి సంబంధించి తొలి సమావేశం, పార్టీ సింబల్‌కు సంబంధించిన వివరాలపై కీలక ప్రకటన చేశారు. పార్టీ తొలి రాష్ట్ర సదస్సు అక్టోబర్ 27న విల్లుపురం జిల్లాలో నిర్వహించనున్నట్లు తమిళగ వెట్రి కళగం దళపతి విజయ్ తెలిపారు. అదే సమావేశంలో పార్టీ గుర్తును సైతం ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. విల్లుపురం జిల్లా విక్రవాండి సమీపంలోని సలై గ్రామంలో సదస్సు జరుగుతుందని విజయ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆ రోజున పార్టీ కార్యాచరణ ప్రణాళిక సైతం వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు. విజయ్ ఫిబ్రవరిలో రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే, ఇటీవల ఎన్నికల సంఘం వద్ద పార్టీని పేరును నమోదు చేశారు. ఈ నెల 17న ద్రవిడ ఉద్యమ ప్రముఖుడు పెరియార్ ఈవీ రామస్వామికి విజయ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎంకే పార్టీ వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురైపై ప్రశంసలు కురిపించారు. తమిళగ వెట్రి కళగం ద్రవిడ భావజాలానికి కట్టుబడి విజయ్ పేర్కొన్నారు. పెరియార్, ఈవీఆర్‌ను అనుసరించకుండా తమిళనాడులో ఎవరూ రాజకీయాలు చేయలేరని వ్యాఖ్యానించారు.

## ఓటుకు నోటు కేసు రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

### బీఆర్ఎస్ నేతల పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు



హైదరాబాద్: ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్‌రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది. ప్రతివాది రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది.

## ఉమ్రా పవిత్ర యాత్ర కు వెళుతున్న ఏం డి..


# సోయాబ్ ను సత్కరించిన అబ్దుల్ జావీద్




మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** పట్టణం లో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎండి షాకీర్ భార్య కౌన్సిలర్ ఫర్జానా బేగం కుమారుడు ఎండి సోయాబ్ శుక్రవారం రోజు న పవిత్ర మక్కా యాత్ర ఉమ్రా కు వెళ్తున్న సందర్భంగా ఉదయం మదర్సా అధ్యక్షులు అబ్దుల్ జావిద్ ఆధ్వర్యంలో ఎండి సోయాబ్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ జాకీర్ మథిన్ ఇస్మాయిల్ ఖాన్ షాను తదితరులు పాల్గొన్నారు

## శుక్రవారం కురిసిన వర్షానికి నేలకు ఒరిగిన బోడ కాకర పందిరి!!







టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి బద్దుతండ గ్రామపంచాయతీ లోని నంద్య తండ చెందిన రైతు బాదావత్ హరిలాల్ సన్నాఫ్ వస్త్రం 42 సంవత్సరాలు తన తన చేనులో వేసిన రెండు ఎకరాల బోడకాకరకాయ తోటను శుక్రవారం కురిసిన వర్షము మరియు గాలి ప్రభావంతో బోడ కాకరకాయ పందిరి కూలి అపార నష్టం వాటిలిందని రెండున్నర లక్షలు అప్పుచేసినానని ఆవేదన వ్యక్తం చేశారు తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

## పలువురికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య !!



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలంలో శుక్రవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రెగళ్లపాడు మాజీ ఎంపీటీసీ శ బానోత్ సరోజినమ్మ తండ్రి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి పరామర్శించరు,అనంతరం లచ్చగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ బిసి సెల్ అధ్యక్షులు జె . నాగ చారి గుండెపోటుతో మరణించగా వారి పార్థవదేహానికి నివాళులు అర్పించి వారి సభ్యులకు పరామర్శించి ధైర్యపరిచారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, బోడ మంగీలాల్ నాయక్, చందర్ సింగ్ నాయక్, బోడ గన్నా నాయక్, శేఖర్, గంగరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం 17 సంవత్సరాలు దాటిన ఉద్యోగస్తులను డిపిఓ లుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆరోగ్యశ్రీ ఉద్యోగులు చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు వారు చేస్తున్న ఆందోళన ఉదృతమైతే హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందని అందుకని ప్రభుత్వం తాత్సారం చేయకుండా తక్షణమే చర్చలు జరిపి సానుకూలంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్న ప్రజల మద్దతు కూడా కూడగట్టి భవిష్యత్తు పోరాటాల్లో భాగస్వామ్యం అవుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ నాయకులు చప్పిడి శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శివంపేట బి ఆర్ఎస్ నాయకులు

### ఆవుల రాజిరెడ్డి,డిసిసి ఆంజనేయులు గౌడ్ నవీన్ గుప్త ఆధ్వర్యంలో



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** నవీన్ గుప్త ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివంపేటకు చెందిన బి ఆర్ ఎస్ క్రియాశీలక కార్యకర్తలు పెయింటర్స్ అసోసియేషన్ 15 సభ్యులను నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ మండల సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు పార్టీలో చేరిన వారు పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ అబ్దుల్ కరీం ఆంజనేయులు శేఖర్ హనుమంతు నరేష్ నిఖిల్ యాదగిరి వెంకటేష్ కరీం నితిన్ ముద్ద గళ్ళ రాజు తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మి రవీందర్ రెడ్డి వారాల గణేష్ ప్రభు లింగం గౌడ్ షేక్ అలీ రాజు శీను శోభన్ గౌడ్ మల్లేష్ యాదవ నాగభూషణం పెద్ద కోళ్ల విక్రం తదితర నాయకులు పాల్గొన్నారు

# పంట రుణపరిమితి పెంచాలి!!

## ప్రయోజనం లేని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ !! పెరిగిన ధరలకు లఅనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల ప్రభుత్వం వింత ఆచారాన్ని వింత పోకడను ప్రదర్శిస్తుందని వనపర్తి జిల్లా రాజపేట సింగల్ విండో సొసైటీ చైర్మన్ రఘు వర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, నేటి సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రైతులకు పంట రుణాలను పెంచకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజా ప్రతినిధులకు జీతాలు పెంచడం తప్ప రైతులకు మాత్రం ఎకరాకు ఒక్కంటికి 40 వేల వరకే పంట రుణం ఇస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు, తెలంగాణ రాష్ట్రంలో మిగతా కమర్షియల్ బ్యాంకులు ఎస్బిఐ, యూకో బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కెనరా బ్యాంక్లు రైతులకు



ఎకరాకు 80 వేల వరకు పంట రుణం ఇస్తున్నారని కానీ ప్రాథమిక సహకార సంఘం సింగల్ విండో సొసైటీలలో మాత్రం మరి దారుణంగా పంట రుణాలు ఇస్తున్నారని కేవలం ఎకరాకు 40,000 క్రాప్ లోన్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన విమర్శించారు, ప్రాథమిక సహకార సంఘాలలో రైతుల మొండి వ్యవస్థ కొనసాగుతుందని సొసైటీ చైర్మన్ గా తాను తన బాధలు చెప్పలేకపోతున్నట్లు ఆయన ఆవేదన చేశారు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో మొత్తం 67 సింగల్ విండో సొసైటీలు ఉన్నప్పటికీ ప్రతి సింగల్ విండో సొసైటీలలో రైతుల క్రాప్ లోన్ పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కూడా ఇవ్వడం లేదని దీనివల్ల రైతాంగం వ్యవసాయ పెట్టుబడులకు తట్టుకోలేక అప్పుల పాలవుతున్నారని అన్నారు, అంతేకాక కోపరేటివ్ సింగల్ విండో సొసైటీలలో తీసుకోవాలంటే రైతులు నరకం అనుభవించక తప్పడం లేదని ఒకపక్క వంటలను తక్కువ ఇవ్వడమే కాక అనేక సవాలక్ష సమస్యలు కండిషన్లు, షరతులు, పేరుతో రైతులను నానా అవస్థలు పెడుతున్నారని రఘువరన్ రెడ్డి అన్నారు, గతంలో పట్టణం తీసుకున్న రైతులు మళ్లీ తిరిగి వివిధ బ్యాంకులలో "నో డ్యూ "ఎలాంటి అప్పు లేకుండా తీసుకురావాలని షరతులు పెట్టడం వల్ల రైతులు బ్యాంకుల చుట్టూ తిరగలేక పంట రుణం పొందలేక విసిగి వేజారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాక తెలంగాణలో కూడా పత్తి, మిరప, పంటలు పండిస్తున్నారని అలాంటి రైతులకు ఎకరాకు ఒక్కంటికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణం అందడం లేదని మిగతా పంటల మాదిరిగానే పంట రుణం మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు, ప్రాథమిక సహకార సంఘాలు బలోపేతం దిశగా ప్రభుత్వం ముందుకు సాగడం లేదని సహకార సంఘాలను రోజురోజుకు అణచివేసే ధోరణిలో పనిచేస్తుందని ఆయన ఆరోపించారు, ప్రతి సంవత్సరం వార్షిక ప్రణాళిక బడ్జెట్ పేరుతో మొక్కుబడిగా వార్షిక ప్రణాళిక సమావేశాలు నిర్వహించి చేతులు దులుపుకోవడం తప్ప పంట రుణాలను నిర్దిష్ట లక్ష్యం మేరకు అమలు చేయలేకపోతున్నారని ఆయన ఆరోపించారు, వెంటనే పంట రుణాలను ఎకరాకు 80 వేలు చెల్లించాలని పంట రుణం తీసుకోవడానికి బ్యాంకులలో నో డ్యూ సర్టిఫికెట్ పద్ధతి తక్షణమే రద్దు చేయాలని రాజవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు, రైతు సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర పడక తప్పదని ఈ విషయం ప్రభుత్వంలోని పెద్దలు గమనించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బ్యాంకు రుణాల తో పాటు రెండు లక్షల రూపాయల రుణమాఫీలో జరుగుతున్న లోపాలను సరిదిద్దాలని రెండు లక్షల రూపాయలకు ఎక్కువ అప్పు కలిగిన రైతుల నుంచి వసూలు చేసే పద్ధతి ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో ఎంత అప్పు ఉన్న రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేస్తామని చెప్పిందని ఆ

APCOB

విషయం ఎందుకు ప్రభుత్వం మాట మార్చిందని ప్రశ్నించారు, అదేవిధంగా వానాకాలం, యాసంగి, రెండు పంటలకు సంబంధించి వెంటనే రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, వానాకాలం సీజన్ పూర్తయి రైతులు యాసంగి పంటకు సిద్ధమైనప్పటికీ రైతు భరోసా నిధులు, 2 లక్షల రూపాయల రుణమాఫీ, బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో అందలేకపోయాయని రఘువర్ధన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు,

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కేజీబీవీ పాఠశాలలు!!

## నాణ్యమైన విద్య కేజీ బీవీల లక్ష్యం!!

## వనపర్తి జిల్లాలో సత్ఫలితాలు ఇస్తున్న కేజీబీవీ లు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** భారతదేశంలో బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ పిసి మైనార్టీ బాలికలకు నాణ్యమైన ఉత విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తూ భారత ప్రభుత్వం 2004 ఆగస్టులో ఈ పథకానికి ప్రారంభించింది,



భారతదేశంలోని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డ షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల్, మైనార్టీలు, ఇతర వెనుకబడిన బాలికలకు



పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు అద్భుత ఫలితాలు అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలు దీటుగా



ఫలితాలలో అగ్రగామిగా నిలుస్తున్నాయి, గ్రామీణ ప్రాంతాలలో వెనుకబట్ట పేద బాలికల కోసం ఈ పథకాన్ని భారత ప్రభుత్వం ఎంతో సంకల్పంతో ప్రవేశపెట్టింది, ప్రాథమిక స్థాయిలో అన్ని వసతులతో అన్ని సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పి ఆ తర్వాత రాను రాను కొన్ని పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు పెంచింది, ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యను అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశంలోని అనేక పాఠశాలలలో ఇంటర్మీడియట్ విద్యను కూడా అక్కడనే కల్పిస్తూ ఆరవ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సర వరకు బాలికలు అన్ని వసతులతో కూడిన విద్యను అభ్యసించేందుకు కేజీబీవీ పాఠశాలలను నెలకొల్పింది రాష్ట్రంలో కొత్త 475 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి మరో కొత్త 26 కేజీబీవీ పాఠశాలలకు ప్రభుత్వం అనుమతి కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిసింది, ఇప్పటివరకు 475 కేజీబీవీ పాఠశాలలో 208 పాఠశాలల్లో ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేసింది, వనపర్తి జిల్లాలో మొత్తం 15 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి అందులో ఐదు పాఠశాలలు ఇంటర్మీడియట్ స్థాయి వరకు అప్గ్రేడ్ చేసినట్లు వనపర్తి జిల్లా సెక్టోరియల్ అధికారి సుబ్బలక్ష్మి తెలిపారు, నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలకు దీటుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కళాశాలలో విద్యాతో పాటు క్రీడలో సాంస్కృతే కార్యక్రమాలలో ముందంజలో ఉన్నాయి, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వనపర్తి ,నాగర్ కర్నూల్ జిల్లాలతో పాటు గద్వాల, నారాయణపేట, మహబూబ్నగర్, జిల్లాలలో కేజీబీవీ పాఠశాలలు కళాశాలలు విద్యారంగంలో నేటి పోటి ప్రపంచంలో దూసుకుపోతున్నాయి, వనపర్తి జిల్లాలో జిల్లా కలెక్టర్ సురభి ఆదిత్య ఎప్పటికప్పుడు కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేయడం సూచనలు సలహాలు ఇవ్వడం పాఠశాల కళాశాల అభివృద్ధి కోసం కలెక్టర్ నిరంతరం కృషి చేయడం అభినందనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందన తెలుపుతున్నారు, అంతేకాక కేజీబీవీ పాఠశాలలను కళాశాలలో నిరంతరం బాలికలకు రాత్రి పగలు తేడా లేకుండా పాఠశాలల ఎస్ వో లు ఉపాధ్యాయురాలు అందుబాటులో ఉంటూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు పాటిస్తున్నారు, వనపర్తి కేజీబీవీ మరికుంట పాఠశాల విద్యార్థులు ఇటీవల తెలంగాణ విమోచన దినోత్సవంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతమైన ఫలితాలు



సాధించారు, అందరినీ ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేజీబీవీ పాఠశాలలకు పేరు ప్రతిష్టలు తీసుకురావడంపట్ల జిల్లా ప్రజలుఅధికారులు అభినందనలు చెప్పారు,

# రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో 15 పతకాలు గెలుపొందిన జిల్లా అథ్లెట్లు

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.మహీధర్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో హైదరాబాద్ ,ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియం లో ఈ నెల 19 మరియు 20 వ తేదీలలో జరిగిన పదవ రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో బద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 30 మంది ఫల్గుని మొత్తం 15 పతకాలు గెలుపొందారు ఇందులొ 9 బంగరు పతకాలు 5 రజిత పతకాలు 1 కాంశ్య పతకాలు అంతేకాక 59 పాయింట్లు తో ఓవరాల్ చంపియన్షిప్ మరియు బాలికల 14 ,16 %ఉ% 20 సంవస్త్రలా విభగాల లో చంపియన్షిప్ సాధించరాని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ సందర్భముగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులును మరియు చీఫ్ కోచ్ పి .నాగేందర్ ,కోచ్ లు ఎం.నరేశ్ ,డి.మల్లికార్జునరావు ,జన్ను గిరిప్రసాద ,ఎం.కృష్ణ లను



బద్రాద్రి కొత్తగుడెం జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొట్టపు రాధాకృష్ణ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాచపల్లి రాజేంద్రప్రసాద్ లు అభినందించారు.విజేతల వివరాలు భద్రచలం కు చెందిన ఎస్.కె.అఫ్రీన్ జవెలిన్ త్రో బంగారు పతకం , సిహెచ్ వేదశ్రీ కిడ్స్ జవెలిన్ మరియు ట్రైయాతలాన్ లో రెండు బంగరు పతకలు ,ఎం.శ్రీ విద్య దొర 80 మీటర్ల హర్డిల్స్ లో బంగరు పతకం , కొత్తగుడెం కు చెందిన జరుపుల దీక్షిత్ షాట్ పుట్ బంగరు పతకమ ,ఎం.పవన్ ,హై జంపు లో బంగారు పతకం , ఏ. వందన డిస్కస్ త్రొ లో బంగరు పతకం ,ఎం.సంగీత త్రీ కిలోమీటర్ల రేస్ వాకింగ్ లో బంగరు పతకం , పీ .కరుణ హై జంపు లో బంగరు పతకం , పాల్వంచ కు చెందిన ఎం.టబు 800 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం మరియు 1500 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం ,పీ .ఉషారాణి 5 కిలొమీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,కొత్తగుడెం కు చెందిన ఎం.సిందు 400 మీటర్ల హర్డిల్స్ లో రజిత పతకం ,ఎం.ఇందు 3000 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం భద్రచలం కు చెందిన టి .శ్రీ తేజ 100 మీటర్ల హర్డిల్స్ లో రజిత పతకం గెలుపొందేరని మహీధర్ తెలిపారు .

# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం






నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు కౌమార విద్యలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమము ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వనపర్తి లో నిర్వహించడం జరిగింది. ప్రారంభ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండడానికి పలు సూచనలు చేయడం జరిగింది. ఆహారపు అలవాట్లు మరియు ప్రవర్తనకు సంబంధించిన విషయాలను వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించినారు విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించాలని మరియు జీవితంలో



లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. తదానంతరము పోస్టర్ మేళా పోటీలు నిర్వహించడం జరిగినది ఈ పోటీలలో 83 పాఠశాలలు పాల్గొనడం జరిగినది. కౌమార దశ చిత్రలేఖన కార్యక్రమంలో మొదటి బహుమతి సాయి వరుణ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కు రెండవ బహుమతి ఎం శ్రీను జడ్పిహెచ్ఎస్ కంచిరావుపల్లి పొందారు కార్యక్రమం ముగింపు సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. ఎం గోవిందరాజులు పాల్గొనడం జరిగింది కౌమార దశలో విద్యార్థుల్లో అనేక ఉద్వేగాలు ఉంటాయని వాటిని నియంత్రిస్తూ జీవితంలో స్థిరపడడానికి ప్రయత్నం చేయాలని సూచించారు తదనంతరం విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త ఎం మహానంది జిల్లా సైన్స్ అధికారి ఎం శ్రీనివాసులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమాదేవి మరియు జీవశాస్త్ర ఫోరం సభ్యులు సాయిచందర్ రెడ్డి మరియు మల్లేష్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలక్టరేట్ ను ముట్టడించిన అంగన్వాడీలు

- మినీ అంగన్వాడీ లకు పదోన్నతి ఇచ్చి సగభాగం వేతనం కోత విధించటం పై ప్రభుత్వం పై కన్నెర్ర చేసిన అంగన్వాడీ లు
- పెండింగ్ వెతనాలు తక్షణమే ఇవ్వాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్ డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ కు గత నాలుగు నెలలుగా ఫుల్ వేతనం ఇవ్వకుండా కట్ చేసి సగం వేతనం ఇస్తున్నందున ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ - హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన అంగన్వాడీ లు జిల్లా కలెక్టర్ట్ ఎదుట 2 గంటల పాటు బైటాఇంచి నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి సీతమహాలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ఐసిడిఎస్ లో పనిచేస్తున్న మినీ అంగన్వాడీ టీచర్ ను నూతన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక శిశు సంక్షేమ శాఖ మంత్రి గా సీతక్క తొలి సంతకం రాష్టంలో గల మినీ అంగన్వాడీ కేంద్రం లను సుమారు 4 వేల సెంటర్స్ ను మెయిన్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి సెంటర్ లో పనిచేస్తున్న మినీ టీచర్ వేతనం రూ :7750 నుండి 13.650 రూపాయలు కు G.O. MS NO 47 dated 10/08/2021 స్పెషల్ సెక్రటరీ TS ICDS.ప్రొసీడింగ్ నెంబర్ 2477/ICDS /2-2022 dated 16/12/2023 ICDS కమిషన్ ఆర్డర్ ప్రకారం గౌరవ వేతనం పెంచటం జరిగింది. పెంచిన వేతనం ముచ్చటగా 3 నెలలు ఇచ్చారు 2024 జనవరి, ఫిబ్రవరి, జూన్ మూడు నెలలు 13.650 రూపాయలు ఇచ్చారు ఇటీవల గత నాలుగు నెలలు నుండి సగ భాగం అనగా 13.650 కాకుండ పాత వేతనం అనగా 7750 రూపాయలు అకౌంట్ లో వేస్తున్నారు, ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ గారు. మంత్రి సీతక్క గారు మిని టీచర్స్ కు పదోన్నతి కల్పించి జీవితాలకు వెలుగు నిచ్చారు అని సంతోషం పడ్డారు కానీ ఆ సంతోషం ని ప్రభుత్వం నీరు గార్చి నది అంగన్వాడీ కేంద్రం లో మినీ టీచెర్స్ విధుల్లో భాగంగా ఆయా పనులు. టీచర్లు పని ఆన్ లైన్ వర్క్, బి ఎల్ ఓ డ్యూటీ లు ఇలా ప్రతి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమం లు విజయ వంతం కావటం లో ఎంతో కష్టం పడుతున్న మినీ అంగన్వాడీ టీచర్లు కు కన్నీళ్లు తెప్పించ కుండా పెంచిన వేతనం 13,650 రూపాయలు ఇవ్వాలి అని 4 నెలలుగా కట్ చేసిన సగం గౌరవ వేతనం మార్చి ఏప్రిల్ జూలై ఆగష్టు నెలలు ఇవ్వాలి అని. ఇక నుండి పెండింగ్ లు పెట్టకుండా రెగ్యులర్ గా గౌరవ వేతనం అందించాలి అని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ మినీ అంగన్వాడీ లకు ఎన్నికలు డ్యూటీ లు రద్దు చెయ్యాలి అని. పెండింగ్ లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఆరోగ్యలక్ష్మి బిల్స్, ఈవెంట్ బిల్స్ ఇవ్వాలి అని మినీ అంగన్వాడీ సెంటర్ లో ఆయా పోస్ట్ లు భర్తీ చెయ్యాలి అని జిల్లా కలెక్టర్ పాటిల్ కి జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత కి వినతిపత్రం ద్వారా విన్నపం చేసాం అని తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కారం చేయక పోతే సమ్మె కు దిగుతాం అని హెచ్చరిక చేశారు.ఈ ధర్నా వద్దకు జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత వచ్చి హామీ ఇవ్వగా ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య,వేల్పుల మల్లికార్జున్. మోహన్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గోనే మణి. వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యాలలిత, పాయంశ్రీలత, రమాదేవి,పద్మ, సరోజినీ. శ్రీదేవి,అరుణ, సునీత. వెంకటమ్మ. లలిత, సరస్వతి, రాజేశ్వరి, స్వర్ణ, రమణ, మహముద్దీన్ ఖాన్ ,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధల మధ్య మీలా ఉన్ నబీ జూలూస్!!!

## భక్తి పారవశ్యంతో పులకరించిన వీధులు!!

## మిన్నంటిన నారాయే తక్బీర్ నినాదాలు



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మీలాద్ ఉన్ నబీ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య జులుస్(శోభ యాత్ర) నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రార్థనల అనంతరం రంగురంగుల జెండాలను చేతబూని పెద్దలు యువకులు పిల్లలు "నారయే తక్బీర్" నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. మహమ్మద్ ప్రవక్త కీర్తిని కొనియాడుతూ యువకులు నాతియా కలాం పాడుతూ ముందుకు సాగారు. సంత బజార్, జాఫర్ పెట్రోల్ పంప్ నుంచి ప్రధాన రహదారి గుండా పుల్లారెడ్డి హాస్పిటల్ రోడ్డు రాంనగర్ కాలనీ వీదుల గుండా పాత మార్కెట్ యార్డ్ నుంచి ప్రధాన రహదారిపై ర్యాలీ కొనసాగింది.



అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ పై జెండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాదిక్ పాషా, మహమ్మద్ ఇబ్రహీం,షేక్ యాకూబ్ బావజీర్, మహ్మద్ హబీబ్ ఖాన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్,కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, మైనారిటీ యువజన నాయకులు మహమ్మద్ ఖాదర్, మహ్మద్ ఖాజా బాబా లతోపాటు దావతే ఇస్లామి ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా బాధ్యులు మహమ్మద్ మోసిన్ అత్తారి, అన్వర్ అత్తారి, మహమ్మద్ జాకీర్ సిద్ధిఖి లతోపాటు పెద్ద సంఖ్యలో యువకులు ముస్లిం పెద్దలు చిన్నారులు పాల్గొన్నారు. డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐ కనకయ్య పోలీసులు భద్రత ను పర్యవేక్షించారు.ముస్లిం గోల్డ్ మర్చంట్ ఆధ్వర్యంలో అన్నదానం మిలాద్ ఉన్ నబీ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం జామా మస్జిద్ ఆవరణలో నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ముస్లిం బంగారు వ్యాపార దుకాణ యజమానులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహమ్మద్ ఖలీల్, సాదిక్ అలి, సాజిద్,మాజీద్, మౌసిన్ లతోపాటు బంగారు దుకాణాల యజమానులు తదితరులు ఈ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో సెప్టెంబర్ 22, 23 న జరిగే ఆటో,క్యాబ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల సెప్టెంబర్ 22 ,23 తేదీన జరుగు ఆటో, క్యాబ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 3 వ మహాసభలు జరగనున్నాయని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య తెలిపారు. ఈ మహాసభ కి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఏఐటియుసి జాతీయ నేత వి ఎస్ బోస్, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు .ఈ మహాసభలకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రవేశపెట్టడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దుర్గంగా మారిందని వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని. ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లులు. 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్స్ ఇవ్వాలని. తదితర డిమాండ్స్ కోరుతూ ఈనెల సెప్టెంబర్ 22, 23 తేదీలలో కొత్తగూడెం బస్టాండ్ దగ్గర కొత్తగూడెం క్లబ్ లో జరుగు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున ఆటో కార్మికులు తరలిరావాలని కంచర్ల జములయ్య కోరారు.

# ఆగమశాస్త్రం ఆగమైంది!!

## పవిత్ర కు ప్రాణం పోయింది!! వైయస్ జగన్ పై చర్యకు డిమాండ్!! తిరుమల తిరుపతి లో మహా పాపం!! బిజెపి రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్ ఆరోపణ!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రపంచంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం లో గత జగన్ పరిపాలనలో జగమెరిగిన సత్యం జరిగినట్లు బిజెపి రాష్ట్ర కౌన్సిల్



సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపించారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హిందూ ధార్మిక సిద్ధాంతాన్ని నాశనం చేశాడని ఆయన ఆరోపించారు, ఇందుకు నిదర్శనం తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో ప్రసాదంలో జరిగిన కల్తీ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుందని తిరుమల లడ్డుకు ఉన్నా ప్రాధాన్యతను వైయస్ ప్రభుత్వంలో పూర్తిగా కనుమరుగేవిధంగా కుట్ర చేశాడని స్వామివారి నిత్య కళ్యాణం లో కైంకర్యంలో లోపాలు గత వైయస్ జగన్ ప్రభుత్వంలో జరిగినట్లు పరిశోధన మండలి జరిపిన విచారణలో బయటపడిందని ఆయన అన్నారు, గత ప్రభుత్వంలో తిరుమల కొండపై మాడవీధులలో మెట్ల మార్గంలో చెప్పులు లేకుండా భక్తులు తరతరాలుగా నడకబాటన దర్శనానికి పోతున్న విధానాన్ని జగన్ స్వస్తి పలికి చెప్పులతో మాడవీధుల గుండా, తిరుమల కొండపై,



రక్షకబటులు ,బ్రోకర్లు, చెప్పులు ధరించి దర్జాగా తిరుమల కొండలు కలుషితం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సంగతి ఆయన గుర్తు చేశారు, తిరుమల తిరుపతి వెంకన్నకు పెరుగుతున్న ఆదరణను భరించలేక ఓర్వలేక వైయస్ జగన్ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రోజురోజుకు క్రైస్తవ ప్రార్థన మందిరంగా చేయడానికి కుట్ర చేశాడని ఆయన ఆరోపించారు, లడ్డు తయారీలో కల్తీ వస్తువులు నెయ్యి కలపడమే కాక ప్రతి ప్రసాదంలో కల్తీ రాజ్యమేలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అప్పట్లోనే ఏడుకొండలను రెండు కొండలుగా చేయడానికి జగన్ ప్రభుత్వం కుట్ర చేసిందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు, కేంద్ర ప్రభుత్వం లడ్డు తయారీలో జరిగిన అక్రమాలు కల్తీ వస్తువుల వాడకం తో పాటు వైయస్ జగన్ ప్రభుత్వం హయాంలో తిరుమల తిరుపతి కొండపై జరిగిన అవినీతిని బయటపెట్టేందుకు సిబిఐతో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, ఇలాంటి దుర్మార్గమైన చర్య తిరుపతిలో అప



పవిత్రం చేయడం వల్లనే అతివృష్టి అనావృష్టి వల్ల దేశం అల్లకల్లోలం అవుతుందని మున్నూరు రవీందర్ ఈ సందర్భంగా అన్నారు, కచ్చితంగా వైఎస్ జగన్ హయాంలో జరిగిన ప్రతి అవినీతిని బహిర్గతం చేయాలని బాధ్యులైన వైయస్ జగన్ తో పాటు, దేవాదాయ శాఖ ప్రధాన అధికారులు కార్య నిర్వహణ అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,

# మావోయిస్టుల రహిత దేశం చూడడం సాధ్యమేనా!!

## తుపాకీ గుండ్లతో రాజ్యాధికారం సాధ్యం కాదు!!

## మావోయిస్టుల అణచివేతకు కేంద్రం సిద్ధం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతదేశంలో 2026 నాటికి మావోయిస్టు రహిత దేశంగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుంది ,ఆపద వస్తే అడవిలో నుంచి అన్నలు వస్తారని ఎదురుచూసిన అణగారిన ప్రజల సంఖ్య నేటికీ రెండు తెలుగు రాష్ట్రాలలో తగ్గుముఖం పట్టినప్పటికీ సమీప సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రాంతాల్లో కొన్నిచోట్ల మావోయిస్టుల ప్రాబల్యం ఇప్పటికీ కొనసాగుతుంది, భూస్వాములు పెట్టుబడిదారీ విధానాలకు గిరిజన భూములను రక్షణ కల్పించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలు వంటి అంశాలపై పోరాటాల నిర్వహించిన మావోయిస్టులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు పనిచేసిన ముఖ్యమంత్రులలో ఒక్కొక్కరు ఒక తీరుగా మావోయిస్టులపై ఉక్కు పాదం మోపారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు మావోయిస్టులను ద్వేష భక్తులు అన్నారు ఆ తర్వాత, అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మావోయిస్టుల అణచివేతకు తీవ్రమైన శ్రమ కఠిన నిర్ణయాలు తీసుకోవడం మావోయిస్టులపై ఉక్కు పాదం మోపారు, అందువలన చంద్రబాబు నాయుడును తిరుమల అలిపిరి దగ్గర ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్ పై పట్టపగలు భీభత్సమైన దాడులకు పాల్పడ్డారు అప్పుడే మావోయిస్టులపై నిషేధాన్ని ప్రకటించింది,,ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో మావోయిస్టులపై కఠిన నిర్ణయాలు తీసుకున్నారు, 1980 నుంచి 2002 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణ రాష్ట్రం 10 జిల్లాలలో పట్టపగలు మావోయిస్టులు పోలీసుల మధ్య భీకరమైన పోరాటాలు కాల్పులు జరగడంతో అడవితల్లి ఎరుపు ఎక్కిపోయింది, నిజాం నియంతృత పాలన నుంచి తెలంగాణ ప్రజల విముక్తి కోసం భూస్వామి పెట్టుబడిదారు విధానం వెట్టిచాకిరి విధానాలకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో మావోయిస్టుల సిద్ధాంతాలను పాటిస్తూ పోరాటాలు



అప్పట్లో జరిగాయి, ఇప్పటికీ మావోయిస్టుల గుర్తింపుగా తెలంగాణ సాయుధరైతంగా పోరాటం కొన్నిచోట్ల జరుగుతుంది, తుపాకి తూటాలతో రాజ్యాన్ని సాధించుకోలేరు కానీ ప్రజాస్వామ్యం దేశంలో ప్రజల చేత ప్రభుత్వం రాజ్యాలు ఏర్పడతాయి తప్ప తుపాకీ తూటాలకు రాజ్యాధికారం రాదని తేటతెల్లమైంది,తుపాకు గుండ్లతో రాజాధికారం కోసం మావోయిస్టులు చేసిన ఉద్యమాలు నీరుగారిపోయాయి, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మావోయిస్టుల ప్రాబల్యం అంతగా లేకపోయినప్పటికీ సమీప సరిహద్దు రాష్ట్రాల నుంచి మావోయిస్టుల ఉద్యమాలు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అడపాదడపా ప్రభావం చూపుతున్నాయి, ఖమ్మం ,నల్గొండ, వరంగల్, కరీంనగర్, జిల్లాలలో ఇతర రాష్ట్రాల మావోయిస్టు కార్యక్రమాలను చాప కింద నీరు లాగా



కొనసాగుతున్నట్లు తెలుస్తుంది, సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20 వరకు మావోయిస్టు పార్టీల వ్యవస్థాపక దినోత్సవాలు నల్లమల్ల అటవీ ప్రాంతాలలో నిర్వహించేందుకు మావోయిస్టులు సిద్ధమైనట్లు తెలుస్తుంది, దండకారణ్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది, కేంద్ర ప్రభుత్వం మాత్రం 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టు రహిత భారతదేశంగా తీర్చిదిద్దడానికి కేంద్ర హెూంమంత్రి అమీషా ప్రకటన విడుదల చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో మావోయిస్టుల పార్టీలో అలజడి మొదలైంది దేశంలో అనేక రాష్ట్రాలలో ఇప్పటికీ మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు అంతులేకుండా విచ్చలవిడిగా కొనసాగడం తో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది, మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మావోయిస్టులను, ఉగ్రవాదులను అరికట్టడం లో కీలక పాత్ర పోషించిన బిజెపి ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాలలోపు పూర్తిగా దేశంలో ఉగ్రవాదం నక్సలిజం అంతం చేసే అవకాశం ఉందని చెప్పవచ్చు,

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాస వేడుకలు





మహబూబాబాద్(గౌతమ్ న్యూస్): మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాస శుభా సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం అహ్లే సున్నతుల్ జమాత్ కమీటి ఆధ్వర్యంలో మహ అన్నదానం (దమ్ కి చికేన్ బిర్యానీ) కద్దు కా ఖీర్ (పయాసం) సూమరు 1500, మంది పేదప్రజలకు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహ్మద్‌ఫరిద్, మహ్మద్ ఖలీల్,మహ్మద్అసద్, మహ్మద్‌గౌస్ ,సయ్యద్ అహ్మద్‌రిజ్వీ ,సయ్యద్ జాకిర్,యూత్ సభ్యులు గయాజ్,అస్లం,మోహసిన్,ఫజిల్, ఫయిజల్, మఖ్‌సుద్, సమీర్, సయిద్,దిలవార్, అన్సారీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ రామవరం సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్

### పాల్గొన్న 10,11వ వార్డు కౌన్సిలర్లు మునిగడప పద్మ ,భూక్య శ్రీనివాస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం (అర్బన్)బీ కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం సెక్టార్, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. రామవరం నేతాజీ స్కూల్లో ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, 10 ,11 వార్డుల కౌన్సిలర్లు మునిగడప పద్మ ,బుక్య శ్రీనివాసులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనత ను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పౌష్టికాహారం -దానిలోపం వల్ల జరిగే నష్టాలను బాలికలకు వివరించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే రక్తహీనత నుండి బాలికలు రక్షణ పొంది ఆరోగ్యకరమైన బాలికలుగా పరినితి పొందుతారని వారు అన్నారు. ఏ ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి రక్షణ పొందు తరో వాటిని ప్రాజెక్టు ద్వారా వివరించారు. అనంతరం బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపతి, అంగన్వాడీ టీచర్స్ డి నీలవేణి, కల్లూరి రజిత, రమాదేవి, వాణి, ఈశ్వరి మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో సార్లు చెప్పాను..

## ఐదేళ్ల పాటు ఆ మహా పాపం జరిగిపోయింది

### రమణ దీక్షితులు



తిరుమల (గౌతమ్ న్యూస్): తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వివాదంపై టీటీడీ శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు ఏవి రమణ దీక్షితులు సంచలన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రసాదాలపై అనేక ఫిర్యాదులు చేశానన్నారు. ప్రసాదాలు నాణ్యత లేదని, దిట్టం సరైన పద్ధతితో చేయడం లేదని, రుచిలో కూడా మార్పు వచ్చిందని అప్పటి ఈవో, చైర్మన్ల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కానీ తన ఫిర్యాదులు కనీసం పట్టించుకోలేదన్నారు. గత ఐదేళ్ల పాలనలో నాసిరకం అన్న ప్రసాదం, నివేదించారన్నారు. సిఎంగా చంద్రబాబు అధికారం చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన చేపట్టారన్నారు. నాణ్యతపై లోపాలు ఎత్తి చూపినందుకు తనను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. అధికారులు కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రభుత్వ కేసుల వల్ల ఆలయానికి దూరంగా ఉండవలసి వచ్చిందన్నారు. ప్రశ్నించినందుకే తనను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలోతో భక్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారన్నారు. అన్నం పెట్టే దేవుడికి సూచిగా, రుచిగా నివేదనలు పెట్టాలన్నారు. నైవేద్యంలో కల్తీ జరగడం బాధాకరమన్నారు. స్వామి వారికీ సరైన రీతిలో నివేదనలు జరగడం లేదన్నారు. గత ఐదేళ్ళలో ప్రసాదాల నాణ్యత గురించి అప్పటి ఈవోకు, చైర్మన్‌కు అనేక సార్లు చెప్పానని, అయితే మిగతా అర్చకులు తనతో కలిసి రాకపోవడంతో ఆ మహా పాపం ఐదేళ్ల పాటు జరిగిపోయిందని తెలిపారు.

## సమాచార హక్కు చట్టం అనేది

## చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వహించాలి అని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు.ఈసందర్భంగా అమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి.వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## ఆయుధాలు వీడకపోతే.. ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతాం



మావోయిస్టులు హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఆపరేషన్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈనేపథ్యం లో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. హింసను వీడి లొంగిపోవాలని మావోయి స్టులకు సూచించారు. ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ హింసాకాండలో 55 మంది బాధితులను ఉద్దేశించి ఆయన శుక్రవారం ఈమేరకు వ్యాఖ్యానించారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించుకున్నారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు ఒకప్పుడు నేపాల్ నుంచి పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకు కారిడార్ ఏర్పాటుచేయాలని భావించారని కానీ, మోడీనేతృత్వంలో దాన్ని ధ్వంసం చేశామన్నారు. ఈసందర్భంగా హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

# సమాజ హితంకోసం మహమ్మద్ ప్రవక్త బోధనలు దోహదపడతాయి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

### కొత్తగూడెం, రామవరం లో భారీ మిలాద్-ఉన్-నభి జులూస్ నిర్వహించిన ముస్లిం సోదరులు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : శాంతి, సౌభ్రాతృత్వంతో కూడిన మార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు మహమ్మద్ ప్రభక్త బోధనలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా విద్వేశాలు లేని నిర్మించుకోవచ్చని, అందుకు ప్రతిఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజైన మిలాద్-ఉన్-నభి పండుగను పురస్కరించుకొని శుక్రవారం



డిపో మజీద్ నుంచి రైల్వే స్టేషన్, బస్టాండు మీదుగా రైల్వేస్టేషన్ వరకు, 14 నంబర్ మదీనా మజీద్ నుంచి రామవరం సెంటర్ వరకు వేర్వేరుగాజులూస్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన వివిధ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ శ్రమ జీవికి తన చెమటచుక్క ఆరకముందే తన కష్టార్జితాన్ని అందించాలని మహ్మద్ ప్రవక్త సూచనను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మత విద్వేశాలు దేశ పురోగతికి, సమాజ గమనానికి విఘాతం కలిగిస్తాయని, ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకతీతంగా కలిసి మెలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. మహ్మద్ ప్రవక్త చూపించిన ఫిత్రా, జకార్డ్ వంటి నియమాలు పేదవాడి ఆకలిని శ్రమను గుర్తించేందుకు ఏర్పాటు చేసినవేనని, తన సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైందన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు, షాదీఖానా, ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, సిపిఐ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కె ఫయుం దాదా, సిపిఐ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖాయూం, 2 ఇంక్లైన్ మాజీ ఉపసర్పంచ్ సింగిరాల రమేష్, ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు, రామవరం మజీద్ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, కార్యదర్శి అంకుష్ కాద్రి, హుస్సేన్,అంజత్, హలీం, కాజా పాషా, మహమ్మద్, మక్బుల్, యాకూబ్ పాషా, గౌస్, అసద్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా కానుకగా 33 శాతం లాభాల బోనస్ ప్రకటించిన

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి సిఎండి బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు ఇందులో రూ.2,412 కోట్ల లో 33 శాతం(796 కోట్లు) లాభాల బోనస్గా ప్రకటన రూ.2,289 కోట్ల తో సింగరేణి భవిష్యత్, వ్యాపార విస్తరణ ప్రణాళి కలు సగటున ఒక్కో కార్మికుడికి ఒక లక్ష 90 వేల రూపాయల లాభాల బోనస్ గతేడాది కన్నా రూ.20 వేలు అదనంగా చెల్లింపు సింగరేణి చరిత్రలో అత్యధిక బోనస్ తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి లాభాల బోనస్ చెల్లింపునకు నిర్ణయం సగటున రూ.5 వేల వరకు చెల్లింపు సింగరేణి కార్మికుల పనితీరును, సంస్థ ప్రగతిని కొనియాడిన సీఎం, డిప్యూటీ సీఎం కార్మికుల పక్షాన ప్రభుత్వానికి సీఎండీ, కార్మిక సంఘాలు, అధికారుల సంఘాల కృతజ్ఞతలు సింగరేణి భవన్, సెప్టెంబరు 20, 2024 దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా.. మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి సచివాలయంలో లాభాల బోనస్ను ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటా గా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ. 1,90,000 వరకు అందుకోనున్నాడు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్ గా నిలువ నుంది. అలాగే సింగరేణి చరిత్రలో తొలిసారిగా సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

### గతం కన్నా 85 కోట్లు అధికం..

2022 -23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతం తో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా ఇప్పుడు 33%తో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది అప్పటి కన్నా 85 కోట్లు అధికం. అప్పుడు కార్మికులు సగటున ఒక లక్ష 70 వేల రూపాయలు లాభాల బోనస్ గా అందుకోగా ఇప్పుడు సగటున ఒక లక్ష 90 వేల రూపాయలు అందుకోబోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ.4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది.

### నాడు లాభాల బోనస్ రూ.2782 నేడు దాదాపు 2 లక్షలు

1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1999 -2000 సంవత్సరం లో తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10% అనగా 30 కోట్లను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. నాడు కంపెనీలోఉన్న ఒక లక్ష 8 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనూ లేదు.. నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. దీనితో లాభాల వాటా బోనస్ను ప్రతీ ఏడాది పెంచుతూ కార్మికులకు పంపిణీ చేస్తున్నారు. 2013-24లో లాభాల బోనస్ 20 శాతాని కి పెరిగింది. అప్పుడు సగటున కార్మికుడు 13,751 రూపాయలు లాభాల వాట బోనస్ గా స్వీకరించాడు. 2021- 22 నాటికి ఇది 30 శాతానికి చేరుకోగా సగటున కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందింది. ఈ ఏడాది సింగరేణి చరిత్ర లోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1,90,000 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు.

### తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి కూడా బోనస్...

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికుల కూడా లాభాల బోనస్ను చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.. కంపెనీ లో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్ను చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది.

### బహుముఖ వ్యాపార విస్తరణ

ఈ ఏడాది వచ్చిన 4701 కోట్ల రూపాయల లాభాలలో 2289 కోట్ల రూపాయాలను కంపెనీ విస్తరణ , అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కంపెనీ ఆర్థిక సుస్థిరత, భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు.. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్ను 1,000 మెగావాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం కల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో తెలంగాణ జెన్కో భాగస్వామ్యంలో 800 మెగావాట్ల ప్లాంట్ను ,ఒడిశాలో 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ప్రణాళికలను రూపొందించి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో వీకే ఓసీ, గోలేటి ఓసీ, నైనీ ఓసీలను ఈ ఏడాది ప్రారంభించనున్నట్లు, తద్వారా ఏడాది ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నులకు చేరుకోనుందన్నారు. అలాగే నూతన సీహెచ్పీల నిర్మాణం, కార్మికుల సౌకర్యార్థం క్వార్టర్లు, కార్మికుల పిల్లల కోసం సింగరేణి పాఠశాల ఆధునికీకరణ, రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ, క్యాథ్ ల్యాబ్ల ఏర్పాటు, క్యాంటీన్ల ఆధునికీకరణ, హైదరాబాద్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలతో కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉందని, కాబట్టి కార్మికులు, అధికారులు సమర్థంగా పనిచేస్తూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేసి సంస్థను ఆదర్శవంతమైన కంపెనీగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేంసాగర్ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు లక్ష్మీ పతి గౌడ్, జీఎంలు సుభానీ, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.సింగరేణి కార్మికులకు లాభాల వాటా ను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి కార్మికుల తరఫున సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థలో గల 41,500 మంది కార్మికులు, అధికారులకు ఈ బోనస్ ను దసరా పండుగకు ముందు చెల్లించేందు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బంది, ఆర్థిక శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.


# 510 జీవో ప్రకారం వేతనాలు 4000 మందికి వెంటనే వేతన సవరణ చేసి క్యాడర్ ఫిక్స్ చేసి వేతనాలు పెంచాలి

### జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలి జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్. సురేష్ నాయక్-



హనుమకొండ జిల్లా (గౌతమ్ న్యూస్): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం)లో గత అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుచున్న ఉద్యోగులందరినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్మనెంట్ చేయాలని ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్ .సురేష్ నాయక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుకునే సందర్భంలోనే వీరికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారితంగా సెలక్షన్ చేయటం జరిగిందని, మరియు వెయిటేజ్ 30 మార్కులు ఇవ్వాలని 70 మార్కులకు ఎగ్జామ్ పెట్టాలని ఎంపీ బలరాం నాయక్ చెప్పడం జరిగింది.. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కాంట్రాక్ట్ చట్టం ప్రకారం ఉద్యోగులకు 510 జీవో ప్రకారం వేతనాలు 4000 మందికి గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అన్యాయం చేసిందని గుర్తు చేశారు 4000 మందికి క్యాడర్ ఫిక్స్ చేసి ,బేసిక్ వేతనం ఉద్యోగులకు ఇవ్వాలని ఎం.పీ బలరాం నాయక్ చేసి వేతనాలు పెంచేందుకు సహకరించాలని కోరారు. అలాగే సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని వారు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చి ఇప్పటికీ 10 నెలలు అవుతుంది కావున ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని వారు ఎంపీ బలరాం నాయక్ విజ్ఞప్తి చేశారు. ల్యాబ్ టెక్నీషియన్లు కు, ఫార్మసిస్టకు పర్మనెంట్ అయ్యేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నటువంటి జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను విస్మరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారు తెలియజేశారు. ఉద్యోగులకు అధిక పనిభారంతో సతమతమవుతున్నారని అన్ని స్థాయిల్లో సరిపడా సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ పనిచేస్తున్న ఉద్యోగులందరినీ తక్షణమే క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్. సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీ కార్యక్రమంలో వరంగల్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్, ఒశపాక సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## హర్యానా ప్రభుత్వం పదేళ్లుగా నిద్రపోతోంది



న్యూఢిల్లీ : హర్యానాలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా ఆ రాష్ట్ర ప్రజలకు హామీల వర్షం కురిపించాయి. తాజాగా శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హర్యానా ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికి సంబంధించిన వీడియోను ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. హత్యల్లో, కిడ్నాపింగ్‌లో హర్యానా నెంబర్ వన్‌గా ఉంది. రైతులకు ఎంఎస్‌పి లభించలేదు. దానికిబదులుగా వారి కోసం నల్లచట్టాలు వచ్చాయి. హర్యానా ప్రభుత్వం గత పదేళ్లుగా నిద్రపోతోంది. ప్రజలారా మీరు మేల్కొండి! కాంగ్రెస్ లావో.. హర్యానా బచావో' అని ఖర్గే వీడియోలో పేర్కొన్నారు. కాగా, తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉచిత వైద్యం 25 లక్షల వరకు పెంచుతూ హామీ ఇచ్చింది. బిజెపి 10 లక్షల వరకే ఉచిత వైద్యాన్ని అందించనున్నట్లు మేనిఫెస్టోలో తెలిపింది. మహిళలకు నెలకు రూ. రెండు వేల రూపాయలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రకటిస్తే.. బిజెపి కేవలం వంద రూపాయలు పెంచి.. మహిళలకు రూ. 2,100 ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చింది. ఇక బిజెపి యువతకు రెండు లక్షల ఉద్యోగాల్ని కల్పిస్తామని హామీ ఇచ్చింది.


## పెనం నుంచి పొయ్యిలో పడ్డ బంగ్లాదేశ్..



### ఆ దేశంలో ఆర్మీ రూల్..

బంగ్లాదేశ్ పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లైంది. రిజర్వేషన్ కోటాకు నిరసగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో షేక్ హసీనా ప్రధాని పదవికీ రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చింది. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అక్కడ మతోన్మాదులు రెచ్చిపోతున్నారు. దేశ అంతర్గత భద్రత తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ అనేది ఆ దేశంలో లేనే లేదు. నిరసనల సమయంలో పోలీసులు టార్గెట్‌గా హత్యలు జరగడంతో, విధుల్లో చేరేందుకు వారు సుముఖత చూపించడం లేదు. దీంతో దేశవ్యాప్తంగా అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యంగా మారాయి. చాలా మందిని బెదిరించి వారి ఆస్తుల్ని రాయించుకోవడం, మైనారిటీలను బెదిరించి ఉద్యోగాలకు రాజీనామా చేసేలా బలవంతం చేయడం లాంటి పనులు కొనసాగుతున్నాయి. ఇక జమాతే ఇస్లామీ, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) వంటి మతోన్మాద పార్టీలు రెచ్చిపోతున్నాయి. బురా? ధరించకుంటే మహిళలపై దాడులు చేస్తున్నారు. ఇతర మతస్తులతో గుంజీలు తీయిస్తున్నారు. ఇలాంటి ఘటనల్ని అదుపు చేయడంతో అక్కడి తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మహ్మద్ యూనస్ శాంతియుతంగా ఉండాలని కోరడం తప్పితే, ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉంది. దీంతో పరిస్థితి చక్కదిద్దేందుకు ఆర్మీ సాయం కోరారు. పాలన అస్తవ్యస్తంగా మారడంతో మహ్మద్ యూనస్ బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఉద్ జమాన్ కార్యాలయాని వెళ్లి మరీ బంగ్లాదేశ్ అంతర్గత పరిస్థితి గురించి చర్చించారు. ఆర్మీకి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలను కట్టబెట్టింది. ఈ అంశానికి సంబంధించి బంగ్లాదేశ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాబోయే 60 రోజుల పాటు దేశంలో అంతటా జిల్లా మేజిస్ట్రేట్ పర్యవేక్షణలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లుగా పని చేయనున్నారు. ఈ పవర్స్ ద్వారా ఆర్మీ ప్రజలను అరెస్ట్ చేయడం, నిర్బంధించడం, అల్లర్లని అణిచివేయడానికి కాల్పులు జరడపడం వంటి అధికారాలను కలిగి ఉంటుంది.తాత్కాలిక ప్రభుత్వ న్యాయ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ నిర్ణయానికి కారణాన్ని వివరిస్తూ, చాలా చోట్ల పరిస్థితి విధ్వంసకరంగా ఉందని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాలకు పెద్దపీట వేస్తూ.. ఈ పరిస్థితుల్లో సైన్యానికి మేజిస్ట్రేట్ అధికారాన్ని కల్పించామన్నారు.

## సీబీఐ విచారణ జరిపించండి..
## ఏపీ సీఎంకు బండి సంజయ్ లేఖ..



**అమరావతి,:** ఏపీ సీఎంకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన గురి చేసిందన్నారు. శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందువుల మనోభావాలను తీవ్రంగా కలిచి వేస్తోందన్నారు. శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా గత పాలకులు పట్టించుకోలేదన్నారు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదని తెలిపారు. 'జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు (చంద్రబాబు) చేసిన వ్యాఖ్యలతో లడ్డూ ప్రసాదంలో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోందన్నారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించడం అత్యంత నీచమని తెలిపారు. హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర జరిగినట్లుగానే భావిస్తున్నామన్నారు. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించడానికి, టీటీడీపై కోట్లాది మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారన్నారు. క్షమించరాని నేరానికి ఒడిగట్టారన్నారు. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడం, అన్యమతస్తులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పించడంవల్లే ఈ దుస్థితి అని తెలిపారు. ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదన్నారు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముందన్నారు. ఈ విషయంలో అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలిపారు. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కనపెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోండి అని తెలిపారు. హిందూ ధార్మిక క్షేత్రంలో అన్యమత ప్రచారం కూడా పూర్తిగా నిషిద్ధం అని తెలిపారు. దేవుడిపై నమ్మకం లేని నాస్తికులకు, అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడంవల్లే తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఆస్కారం ఏర్పడుతోందన్నారు. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించకుండా, అన్యమతస్తులకు టీటీడీలో ఉద్యోగాలివ్వకుండా కఠినమైన చట్టాలు తీసుకురండి అని అన్నారు. తిరుమల కొండ పవిత్రతపై, లడ్డూ ప్రసాదాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయండి అని తెలిపారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలు.. బీజేపీ మోర్చ ఘాటు విమర్శలు..



**న్యూఢిల్లీ,:** దేశ రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా రాహుల్ గాంధీ విదేశీ గడ్డ మీద మాట్లాడారని బీజేపీ మోర్చా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈనేపథ్యంలో బీజేపీ ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండీ దళిత గిరిజన బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ వర్గాలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తుందన్నారు. రాహుల్ గాంధీ రిజర్వేషన్ లు తొలగిస్తా మని అంటున్నారని తెలిపారు. గతంలో నెహ్రూ, రాజీవ్ గాంధీ లు కూడా రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. అంబేద్కర్ ను చట్ట సభల్లో అడుగుపెట్టనీయొద్దని చూసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అంబేద్కర్ తో రాజ్యాంగం రాయించడం నెహ్రూ కి ఇష్టం లేదన్నారు. రాజీవ్ గాంధీ దృష్టిలో రిజర్వేషన్ లు పొందుతున్న వారు మూరు?లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిజ స్వరూపం ఇది అని తెలిపారు. రిజర్వేషన్ లు ఎత్తి వేస్తుందని బీజేపీ పై అసత్య ప్రచారం చేస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఇక్కడ ఓట్ల కోసం బీజేపీ రిజర్వేషన్ లు ఎత్తివేస్తుందని మాట్లాడుతాడని మండిపడ్డారు. విదేశాలకు వెళ్లి రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా, రాజ్యాంగాన్ని అవమానించేలా మాట్లాడుతారన్నారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగ దినోత్సవంను జరపలేదన్నారు. మోడీ ప్రధాని అయ్యాక కాన్స్టిట్యూషన్ డే జరుపుతున్నారన్నారు. ముస్లింల ఓట్ల కోసం బీసీలకి రావాల్సిన రిజర్వేషన్ లు వాళ్ళకి కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అంబేద్కర్ ను గౌరవించింది బీజేపీ అని క్లారిటీ ఇచ్చారు. దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తన మనసులో మాట విదేశాలకు వెళ్లి బయట పెట్టారన్నారు. రిజర్వేషన్ లను తగ్గిస్తామని మాట్లాడారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పప్పు అని తెలిసే ఆయన్ని ప్రధాని చేయలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ తలలో మెదడు లేకుండా మాట్లాడుతున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలకి, మోడీ కి బేషరతు గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# లేలేలే.. లేలేలే.. నా రాజా

## ఇది పాట కాదు.. ప్రామిస్

నిద్ర నుంచి ఎవరినైనా లేపొచ్చు.. ఈ పాటనే కాదు గానీ.. వేరే పాట పాడి కూడా లేపొచ్చు.. లేదా అలారం పెట్టి మరీ లేపొచ్చు. మరి.. శాశ్వత నిద్ర నుంచి.. అదేనండి.. చచ్చిపోయాక ఎవరినైనా లేపొచ్చా??

### మేం లేపుతాం అని అంటున్నాయి కొన్ని కంపెనీలు..


అంతేకాదు.. తాము చెబుతున్నది అబద్ధం కాదని.. కావాలంటే మీరు చచ్చినంత ఒట్టు అని కొంచెం గట్టిగానే చెబుతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో జనం ఈ ఒట్లను నమ్మారు. చచ్చాక కచ్చితంగా లేపుతారు కదూ అంటూ కంపెనీలతో తిరిగి ఒట్టేయించుకున్నారు కూడా..

### వీళ్లంతా ఒట్లు తీసి గట్లు మీద పెట్టేలోపు.. మనం విషయంలోకి వెళ్లిపోదాం...

### రేయ్.. ఎవుర్రా వీళ్లంతా

వీళ్లంతా ఎవరంటే.. అల్కార్, టుమారో బయో, సదరన్ క్రయోనిక్స్, క్రియోరస్, క్రయోనిక్స్ ఇన్‌స్టిట్యూట్ అని ఇలా కొన్ని కంపెనీలు ఉన్నాయి. వీళ్లేం చెబుతున్నారంటే.. చనిపోయాక మన శరీరాన్ని ప్రత్యేక పద్ధతిలో పరిరక్షించి.. 'ఫ్రిజ్'లాంటి దాంట్లో పెట్టేసి.. భవిష్యత్తులో అంటే ఏ 2100లోనో.. లేదా కల్కి 2898 ఏడీలోనో.. మరణాన్ని జయించే మందు లేదా ఏ జబ్బుతో చనిపోయారో దానికి చికిత్స వచ్చినప్పుడు మళ్లీ 'లేపుతారట'!! ఇందుకోసం జస్ట్.. రూ.1.5-1.8 కోట్లు ఇస్తే చాలట. ఎవరు నమ్ముతారు అని అనుకుంటున్నారా.. చెప్పాంగా.. చాలామంది నమ్మారు. ఏకంగా 6 వేల మంది ఈ సర్వీసును బుక్ చేసుకున్నారు. అందులో 500 మంది దాకా.. ఆల్రెడీ 'ఫ్రిజ్'లో శాశ్వత నిద్రలో ఉన్నారు. భవిష్యత్తులో తమను నిద్ర లేపే అలారం కోసం వెయిట్ చేస్తున్నారు. ఇందులో సదరన్ క్రయోనిక్స్ ఇటీవలే 80 ఏళ్ల సిడ్నీవాసి మరణించాక.. అతడిని ప్రత్యేక పద్ధతిలో పరిరక్షించి.. భద్రపరిచింది. ఇలా భద్రపరిచిన వాటిల్లో పెంపుడు జంతువులు కూడా ఉన్నాయి. ఏం జరిగింది.. ఏం జరుగుతోంది.. నాకు తెలియాలి.. అంతా క్రయోప్రిజర్వేషన్ మహిమ. అంటే.. అత్యంత శీతల వాతావరణంలో మానవ శరీరాన్ని భద్రపరచడం.

1 మనిషి చనిపోయాక.. ఈ కంపెనీల ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగుతాయి. మెదడు 'చనిపోకుండా'ప్రత్యేక పరికరాల ద్వారా ఆక్సిజన్, రక్తాన్ని సరఫరా చేస్తారు. 2 శరీరాన్ని ఐసులో ఉంచుతారు. రక్తం గడ్డకట్టకుండా హెపారిన్ ఇంజెక్షన్ ఇస్తారు.. 3 ప్లాంట్‌కు వెళ్లాక.. శరీరంలోని కణాలు ఫ్రీజ్ అయి దెబ్బతినకుండా ఉండటానికి వాటి నుంచి ద్రవాలను తీసేసి.. బదులుగా గ్లిజరాల్ బేస్డ్ రసాయనాన్ని ఎక్కిస్తారు (ఈ కంపెనీల్లో టుమారో బయో మాత్రం వాహనంలో ప్లాంటుకు తెస్తున్నప్పుడే ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని చెబుతోంది) 4 తర్వాత శరీరాన్ని డ్రై ఐసులో -130 డిగ్రీల ఉష్ణోగ్రతకు వెళ్లేదాకా ఉంచుతారు.. 5 అనంతరం లిక్విడ్ నైట్రోజన్ (-196 డిగ్రీలు) ఉన్న మెటల్ కంటైయినర్‌లో తలకిందులుగా వేలాడదీస్తారు. ఎందుకంటే.. ఎప్పుడైనా ప్రమాదవశాత్తూ లిక్విడ్ నైట్రోజన్ లీక్ అయినా సరే.. మన మెదడు భాగం ద్రవాల్లోనే సురక్షితంగా ఉంటుంది.



### నమ్మకమే జీవితం..

మనమా.. రెండు చేతులూ జేబులో పెట్టుకుని.. అలానడుచుకుంటూ వెళ్లిపోదాం.. ఇంత చెబుతున్నారు సరే.. ఇంతకీ ఇది సాధ్యమేనా అంటే.. సినిమాల్లోనే అయితే సాధ్యమే. కానీ బయట అంటే.. ప్రస్తుతానికైతే చాన్సే లేదని నిపుణులు చెబుతున్నారు. వీళ్లను బతికించే టెక్నాలజీయే లేనప్పుడు ఇలా చేయడం మోసపుచ్చడమే అని విమర్శిస్తున్నారు. ఎప్పటికి వస్తుంది అంటే.. చెప్పడం కష్టమేనంటున్నారు. అయితే.. ఏదో సినిమాలో 'నమ్మకమే జీవితం'అన్నట్లు ఈ కంపెనీలు మాత్రం భవిష్యత్తుపై ఆశలు చూపుతున్నాయి. ఇటు జనమూ అలాగే డబ్బులు కట్టేస్తున్నారు. వీళ్లలో ఎక్కువ మంది సంపన్నులే. వీరు తమ సంపదను అనుభవించడానికి.. అలాగే అమరత్వం సాధించడానికి అన్నట్లుగా చేస్తుంటే.. మరికొందరు భవిష్యత్తులో వచ్చే కొత్త టెక్నాలజీలు, అద్భుతాలను వీక్షించేందుకు ఇదో అవకాశమని భావిస్తున్నారు. ఇప్పుడు నయంకాని జబ్బులను నయం చేసే మందులు భవిష్యత్తులో వస్తాయని వాళ్లు నమ్ముతున్నారు. అందుకే ఇలా చేస్తున్నామని అంటున్నారు. ఇంతకీ మనమేం చేద్దాం..

# కృత్రిమ మేధ.. కేరాఫ్ భారత్

## ప్రపంచ ఏఐ టెక్ మార్కెట్‌కు కేంద్రంగా భారత్

- వచ్చే ఐదేళ్లలో ప్రతి ఐదు ఉద్యోగాల్లో ఒకటి ఏఐతో ముడిపడిందే..
- స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ నివేదిక ప్రకారం పెట్టుబడుల ఆకర్షణలో ఐదో స్థానంలో భారత్
- 2022లో 3.24 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- దేశంలో 10 వేల జీపీయూ ఏఐ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులకు అవకాశం
- ఏఐ టెక్నాలజీకి ఊపునిచ్చిన ఇండియా ఏఐ-2024 సమ్మిట్
- పెరుగుతున్న స్టార్టప్స్, మల్టీ నేషనల్ కంపెనీల పెట్టుబడులు
- 'డిజిటల్ ఇండియా, నేషనల్ ఏఐ స్ట్రాటజీ' పాలసీలతో కేంద్రం ప్రోత్సాహం
- ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ రంగంలో అపార అవకాశాలు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తోంది. మనిషిలా ఆలోచించి నేర్చుకోవడమే కాదు.. మనిషిలానే తర్కించడం, కొత్త అర్థాన్ని కనుక్కోవడం, అనుభవం నుంచి నేర్చుకోవడం, సామర్థ్యం పెంచుకోవడం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉంది. అలుపు, విరామమన్నది లేకుండా పనిచేసే ఈ టెక్నాలజీ మనిషి సృష్టించిన మరో అద్భుతం. పంటలు ఎలా పండిస్తే లాభమో చెబుతుంది. పిల్లలకు లెక్కలు (మ్యాథమెటిక్స్) సులభంగా నేర్పిస్తుంది. మన రహదారుల వెంట భద్రతను కట్టుదిట్టం చేస్తుంది. అమెరికా వంటి పెద్ద దేశాల్లోనే కాకుండా ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో, వినియోగంలో భారతదేశం కూడా దూసుకెళుతోంది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అన్ని రంగాల్లోనూ తప్పనిసరి అవసరంగా మారిపోయింది. ఇప్పటికే దేశంలోని కీలక రంగాల్లో దాదాపు 48 శాతం పని కృత్రిమ మేధతోనే నిర్వహిస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరానికి ఇది 55 శాతానికి పెరుగుతుందని అంచనా. చాలా రంగాలు 75 శాతం పైగా కార్యకలాపాలు ఏఐ సాయంతోనే నిర్వహిస్తాయని చెబుతున్నారు. ఇంటి అవసరాల నుంచి పంట పండించడం వరకు ఏఐ వినియోగం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సమీప భవిష్యత్‌లో ప్రపంచ మానవాళి జీవితాలనే మార్చేసే ఏఐ రంగంలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ప్రస్తుతం భారతదేశం అభివృద్ధి చెందుతున్న దశలో ఉంది. అనేక రంగాలు ఇప్పుడిప్పుడే ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకునే మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి. రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ఫ్లాట్‌ఫారాలు రోజురోజుకూ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.



పెరుగుతున్న వినియోగం.. అవగాహన

ఓ పక్క ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్, వ్యవసాయంతో సహా అనేక పరిశ్రమలలో ఏఐ ఉపయోగిస్తుంటే.. మరో పక్క స్కూల్ స్థాయి నుంచి సాధారణ ప్రజల వరకు ఈ సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన పెంచుకుంటున్నారు. ఇంకో వైపు భారత ప్రభుత్వం కనీసం 10,000 గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూ) ఉన్న ఏఐ కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడి పెడుతుందని ఇటీవల జరిగిన గ్లోబల్ ఇండియా ఏఐ సమ్మిట్-2024లో ప్రకటించింది. గతేడాది ఏప్రిల్‌లో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ విడుదల చేసిన 'వార్షిక ఏఐ ఇండెక్స్' ప్రకారం 2022లో ఏఐ ఆధారిత ఉత్పత్తులు, సేవలు అందించే స్టార్టప్‌లు 3.24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాయని.. దక్షిణ కొరియా, జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలను సైతం అధిగమించాయని పేర్కొంది. మనకంటే ముందు యూఎస్, చైనా, యూకే, ఇజ్రాయిల్ మాత్రమే ఉన్నట్టు వివరించింది. భారతదేశంలోని ఏఐ స్టార్టప్‌లు 2013 నుంచి 2022 వరకు మొత్తం 7.73 బిలియన్ డాలర్లు పొందగా, కేవలం 2022 ఏడాదిలోనే దాదాపు 40 శాతం పెట్టుబడులు పెరిగాయి. 2028 నాటికి ఇది 20 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. ఈ రంగానికి ప్రోత్సాహం ఇచ్చేందుకు కేంద్రమే బాధ్యత తీసుకుంటుంది. ఏఐ పరిశోధకులు, కంపెనీలను ప్రోత్సహించేందుకు త్వరలో ఏఐ ఇన్నోవేషన్ సెంటర్‌ను స్థాపించనున్నారు. దీంతో పాటు ఏఐ స్కిల్ డెవలప్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను కూడా రూపొందించాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ప్రారంభ దశలో ఏఐ, డీప్ టెక్నాలజీకి అవసరమైన నిధులను కేంద్రం అందించనుంది. దీని ద్వారా టెక్ నిపుణులకు భారీ డిమాండ్ ఏర్పడుతుందని అంచనా.

బలమైన జాబ్ మార్కెట్ ఇలా

' గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మన దేశ ప్రాధాన్యం పెరుగుతుందన్నది జగమెరిగిన సత్యం. అందుకు తగ్గట్టే దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) ఉద్యోగ మార్కెట్ వృద్ధి చెందుతున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. ఇందులో స్టార్టప్స్‌తో పాటు బహుళ జాతి కంపెనీల్లో ఏఐ టెక్ నిపుణులకు అవకాశాలు భారీగా ఉన్నాయి. ' మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి ఏఐ నైపుణ్యాలకు అధిక డిమాండ్ ఉంది. ఈ డిమాండ్ వల్ల తాజా గ్రాడ్యుయేట్లతో పాటు అనుభవజ్ఞులైన నిపుణులకు ఈ డైనమిక్ రంగంలో అవకాశాలు పెరుగుతున్నాయి. వచ్చే ఐదేళ్లలో ప్రతి ఐదు ఉద్యోగాలలో ఒకటి కచ్చితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాలకు చెందినదై ఉంటుందని చెబుతున్నారు. ' ఈ క్రమంలో ఇంజినీరింగ్ విద్యార్థులు సాధారణ కంప్యూటర్ కోర్సుల కంటే టెక్ రంగంలో కఠినమైన సమస్యలను పరిష్కరించడంలో సరికొత్త అంశాలను నేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రంగంలో పరిశోధన-ఆవిష్కరణలు, విద్యావేత్తలు- పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం బలమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా 'డిజిటల్ ఇండియా, నేషనల్ ఏఐ స్ట్రాటజీ' వంటి ప్రోగ్రామ్‌లను అందుబాటులోకి తెచ్చింది.

నమ్మశక్యం కాని అద్భుతాలు

' భారత ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగాన్ని మార్చగల శక్తి ఏఐకి ఉందని టెక్ నిపుణులు చెబుతున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సమీప కాలంలోనే ఈ టెక్నాలజీ కీలకం కానుందంటున్నారు. ' వ్యవసాయంలో వాతావరణ మార్పులను అంచనా వేసి, ఏ సమయంలో ఏ పంట వేయాలో.. పంటల సస్యరక్షణ, దిగుబడులను పెంచడంలో రైతులకు నేరుగా సహాయం చేయగల సామర్థ్యం దీనికుంది. ' ఈ నేపథ్యంలో అన్ని రంగాలకు కావాల్సిన ఏఐ టెక్నాలజీ సహకారం అందించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పెట్టుబడులు, నిపుణుల నియామకం కొత్త సాంకేతిక పరిజ్ఞానం పెంపునకు ఏఐ పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు స్థాపించనున్నారు. అంటే ఈ టెక్నాలజీపై శిక్షణ నుంచి కొత్త సృష్టి వరకు అనేక విభాగాలకు భారత్ అంతర్జాతీయ మార్కెట్‌కు కేంద్రం కానుంది. ' కృత్రిమ మేధస్సు (ఏఐ)ను ఉపయోగించి నమ్మశక్యం కాని అద్భుతాలు ఆవిష్కరించేందుకు భారతదేశానికి చాలా మంచి అవకాశం ఉందని, ఇది మునుపటి కంటే మరింత అభివృద్ధి చెందడానికి, ఇంటెలిజెన్స్ భారత్‌ను సృష్టించడానికి దోహదం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

ఏఐ టెక్నాలజీ వినియోగం శాతాల్లో


68 బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్,65 టెక్ పరిశ్రమ,52 ఫార్మా అండ్ హెల్త్‌కేర్,43 ఎఫ్ఎంసీజీ అండ్ రిటైల్,28 తయారీ రంగం,22 మౌలిక వసతులు, రవాణ,12 మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్,68 బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

# తెలంగాణ ఉద్యమ గళం

తెలంగాణ ఉద్యమంలో తన ప్రతిభావంతమైన గొంతుతో ప్రజల హృదయాలను దోచిన ఓ గొప్ప గాయకుడు సాయిచంద్. తన పాటతో ఉద్యమ జ్వాలను రగిలించిన మాన్యుడు. ఆయన పాడిన పాటలు తెలంగాణ ప్రజల ఆత్మగా మారి ఉద్యమాన్ని మరింత బలపరిచాయి. గిరిజన గూడెం నుండి, నగర వీధుల వరకు ప్రతి మనసును తాకింది. తెలంగాణ పోరాట జ్వాలలను రేకెత్తించింది. తెలంగాణ ప్రజలకు ప్రేరణనిచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసింది. విప్లవ గీతాలతో ఉద్యమాన్ని నడిపించి, కళాకారుడిగా, ఉద్యమకారుడిగా, జీవితాంతం పోరాడి, తెలంగాణ చరిత్రలో తన పేరును స్థిరస్థాయిగా పాటలతో తనకు తానే చెక్కుకున్న అభ్యుదయ అక్షర శిల్పి తాను. సాయిచంద్ తన చిన్ననాటి నుండే సంగీతం పట్ల మక్కువ చూపారు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన, తెలం గాణ సంస్కృతి, జానపద కళలను తనలో ఇముడ్చుకుని. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత, తన పాటల ద్వారా ఉద్యమానికి తన వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. సాయిచంద్ పాటలు ఉద్యమకారులకు ఒక ప్రేరణగా మారాయి. ఆయన పాటలు తెలంగాణ ప్రజల ఆవేదనను, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ఉండేవి. ఉద్యమ కార్యకర్తలను ఉత్సాహపరిచి, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపేవి. సాయిచంద్ పాటలు తెలంగాణ ఉద్యమ గళంగా మారాయి.

### ప్రజల ఆక్రోశాన్ని పాటగా మలిచి

సాయిచంద్ 1984 సంవత్సరం సెప్టెంబర్ 20వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వనపర్తి జిల్లాలోని అమరచింత గ్రామంలో వెంకటరాములు మణెమ్మ దంపతులకు జన్మించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎం.ఏ తెలుగు పట్టభద్రులై తెలంగాణ ఉద్యమం వైపు అడుగులు వేశారు. అణగారిన వర్గాల ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను అంటగడుతూ, ఐదు దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రజల ఆవేదనను ఆక్రోశాన్ని పాటల రూపంలో ప్రతిధ్వనింప చేశారు. రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా రక్త బంధం విలువ నీకు తెలియదురా అంటూ తెలంగాణ ఉద్యమంలో కొడుకులను కోల్పోయిన తల్లుల బాధలను వివరించే పాట అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ హృదయాన్ని సైతం కరిగించింది అంటే ఏ స్థాయిలో పాటపై, ఉద్యమంపై ప్రాణం పెట్టాడు అర్థం అవుతుంది. రైతుల కష్టాల గురించి, మమతల కోవెల మణిదీపం అమ్మ గురించి, నీ మనసు ఎంత మంచిదో నాన్న అంటూ సాయిచంద్ పాడిన ప్రతి పాట తెలంగాణ ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటుంది.



### రాజకీయం కంటే పాటకే ప్రాధాన్యం!

సాయిచంద్ తన పాటల ద్వారా రాజకీయంగా చురుకుగా పాల్గొన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి మద్దతు నిచ్చారు. తను ప్రత్యక్ష రాజకీయ పదవులు ఏవీ అందిపుచ్చుకోనప్పటికీ తన పాట తన ప్రయాణం మాత్రం ఎప్పుడు ప్రజలతోనే సాగిపోయింది. తన సాహిత్య, సామాజిక రాజకీయ సేవను గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ 2021 డిసెంబర్ 15న సాయిచంద్‌కి గిడ్డంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పదవి బాధ్యతలను అప్పజెప్పింది. అప్పటి నుంచి తన చివరి శ్వాస విడిచేంతవరకు అంటే 2023 జూన్ 29 వరకు కూడా నీతి నిజాయితీలతో తన ధర్మాన్ని నిర్వర్తించారు. తను రాజకీయ పదవుల కంటే కూడా ఉద్యమపాటకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు.

### యాస గోసని గొంతులో దాచి...

సాయిచంద్ లేని లోటు వారి కుటుంబానికే కాదు తెలం గాణ సమాజానికి కూడా తీరని లోటు. సాయిచంద్ ఆశించి న తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని కోరుకుంటూ, తెలంగాణ మట్టి పదాలలో నుంచి పుట్టిన అతి సామాన్యమైన బిడ్డ తెలంగాణ యాస గోసని తన గొంతులో దాచుకుని అవే ఆయుధాలుగా చేసుకొని తెలంగాణ పోరు బాటలో పాటలతో ప్రయాణం కొనసాగించిన, సాయిచంద్ తెలంగాణ ఉద్య మంలో ఒక ముఖ్యమైన వ్యక్తి. ఆయన తన పాటల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేకమైన స్వరం ఇచ్చారు. ఆయన జీవితం ప్రతి తెలంగాణ వాసికి స్ఫూర్తిదాయకం.

## జంతర్ మంతర్ వద్ద ప్రజాకోర్టును ఏర్పాటు చేయనున్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల మోడ్‌లోకి వచ్చారు. సెప్టెంబర్ 22న ఉదయం 11 గంటలకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ జంతాకీ అదాలత్‌ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో అరవింద్ కేజ్రీవాల్ తన అభిప్రాయాలను తెలియజేయనున్నారు. ఈ మేరకు పార్టీ నేత గోపాల్ రాయ్ వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులంతా జంతర్ మంతర్ వద్దకు హాజరు కావాలని పార్టీ కోరింది. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల సన్నాహకంగా పరిగణించబడుతుంది. కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసిన రోజే తాను ప్రజాకోర్టుకు వెళతానని, ప్రజలు తనను మళ్లీ ఎన్నుకునే వరకు ముఖ్యమంత్రి పదవిపై కూర్చోబోనని చెప్పారు. అప్పటి నుంచి అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ప్రచారంలో చురుగ్గా ఉంటారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సీఎం పదవిని వీడిన తర్వాత, కేజ్రీవాల్ తొలిసారిగా జంతర్ మంతర్ నుంచి బీజేపీకి వ్యతిరేకంగా ఫ్రంట్ తెరవనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మీకు తెలియజేద్దాం. ఇలాంటి పరిస్థితుల్లో కేజ్రీవాల్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు వ్యూహాలు రచించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న అతిషి


నేడు అంటే సెప్టెంబర్ 21వ తేదీన ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరగనుంది. అతిషి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు, ఆమెతో పాటు ఆమె 5 మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు, వీరిలో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ మరియు ముఖేష్ అహ్లావత్ ఉన్నారు. అరవింద్ కేజ్రీవాల్ నేటి నుంచి హర్యానా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. కేజ్రీవాల్ ఈరోజు రోడ్ షోలో పాల్గొననున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో 13 కార్యక్రమాల్లో కేజ్రీవాల్ పాల్గొంటారని, ఇందులో రానియా, భివానీ, మెహమ్, అసంద్, బల్లాభ్‌గఢ్‌తో సహా ఇతర నియోజకవర్గాలు ఉంటాయని పార్టీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ సందీప్ పాఠక్ తెలిపారు.

## బ్యాంకులు షరతులు లేకుండా పేదలకు రుణాలు ఇవ్వాలి..



**హైదరాబాద్, :** పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈదేశంలో తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గాలన్నారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలని తెలిపారు. దేశం అటువైపు వెళ్ళాలి.. ప్రజలు వారి కాళ్ళ మీద బ్రతికే దిశగా ఎదగాలన్నారు. పీఎం విశ్వకర్మ మొదటి వార్షికోత్సవ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్. విద్యానగర్ లోని నేషనల్ ఇన్సిట్యూట్ ఫర్ ట్రైనింగ్ అని తెలిపారు. ఆడపిల్లలు కూడా సమాజంలో సమానంగా ఎదుగుతున్నారని అన్నారు. తిండికి లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల్ని చదివిస్తున్నారని అన్నారు. భారతదేశం యువశక్తి గల దేశం.. ఆ యువశక్తి పాన్ డబ్బాల దగ్గర ఉండకూడదు అని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ట్రైనింగ్ ఇప్పిస్తుందని తెలిపారు. ప్రోత్సాహకాలు అందిస్తుందని.. నా తపన కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. స్వయంశక్తి మీద బ్రతికేలా చేయడం అని తెలిపారు. పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. పెద్దలు బ్యాంక్ రుణాలు ఎగ్గొడుతున్నారేమో కానీ మన మహిళా సంఘాలు 98 శాతం రిపేమెంట్ చేస్తున్నాయన్నారు. నైపుణ్యం, సృజనాత్మకత ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. ప్రాచీన వృత్తులు కాపాడుకోవాలి. దీనికోసం నేను మంత్రిగా ఉన్నప్పుడు నిత్యం ఆరాటపడ్డానని తెలిపారు. వృత్తి పనులు చేసే వారు సమాజం మేలు చేసేవారన్నారు. చేతి వృత్తుల వారు జీవితాలను త్యాగం చేసి మానవ కళ్యాణానికి తోడ్పడే వాళ్ళు. వారికి ఏం ఇచ్చినా తక్కువే అన్నారు. చేతి వృత్తుల వారి పట్ల మన మైండ్ సెట్ మారాలి. వారిపట్ల చిన్న చూపు తగదన్నారు. ఆపదలో ఉన్నవాడికి అవసరం ఉన్నవాడికి సాయం చేసేవాడే నిజమైన మనిషి అని తెలిపారు. 77 సంవత్సరాల తరువాత కూడా ఈ దేశంలో పేదరికం ఉంది, ఆకలి ఉందనే ప్రధాని నరేంద్ర మోడీ గారు పీఎం విశ్వకర్మలాంటి స్కీంలు తీసుకువచ్చారన్నారు. ఈదేశంలో తెల్లరేషన్ కార్డు సంఖ్య తగ్గాలన్నారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలన్నారు. దేశం అటువైపు వెళ్ళాలి.. ప్రజలు వారి కాళ్ళ మీద బ్రతికే దిశగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పూర్తి చేసినవారికి సర్టిఫికెట్లు అందించారన్నారు.

## నేషనల్ పోలీసు అకాడమీలో 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల అవుట్ పరేడ్..



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో 76వ ఐపీఎస్ ప్రొబేషనర్ల ఔట్ పరేడ్ జరిగింది. 2023 బ్యాచ్‌కు చెందిన 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లు తమ శిక్షణను పూర్తి చేశారు. వీరిలో 56 మంది మహిళా ఐపీఎస్‌లు ఉన్నారు. 76వ ఆర్ఆర్ (రెగ్యులర్ రిక్రూట్) ఐపిఎస్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు కేంద్ర హోం మంత్రి నిత్యానంద రాయ్ హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న 188 మందిలో 109 మంది ఇంజినీరింగ్, 15 మంది ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అలాగే న్యాయశాస్త్రంలో నలుగురు, ఆర్ట్స్‌లో 28 మంది, సైన్స్‌లో 22 మంది, వాణిజ్యంలో ఎనిమిది మంది, ఇతర డిగ్రీల్లో ఇద్దరు గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అలాగే 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లకు యువత ఎక్కువ. 25 ఏళ్లలోపు వారు 15 మంది, 25–28 ఏళ్లలోపు వారు 102 మంది ఉన్నారు. మహిళా ఐపీఎస్ అధికారులు 54 మంది ఉండగా అందులో 38 మంది అవివాహితులే. అలాగే, 134 మంది పురుషులలో 116 మంది అవివాహితులే. కాగా, 76వ ఆర్ఆర్ (రెగ్యులర్ రిక్రూట్) ఐపీఎస్ బ్యాచ్‌లో 188 మంది భారతీయులు, 19 మంది విదేశీయులు ఫేజ్–1 బేసిక్ కోర్సులో మొత్తం 207 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ తెలిపారు. 19 మంది విదేశీయుల్లో నేపాల్, భూటాన్, మారిషస్, మాల్దీవులకు చెందిన వారున్నారు.

## కాంగ్రెస్ నేతలు విదేశాలకు వెళ్లి ఇలాంటి స్పీచ్‌లు ఇస్తున్నారు



**న్యూఢిల్లీ,:** కాంగ్రెస్ పార్టీ నేతలు విదేశాలకు వెళ్లి అక్కడ దేశ వ్యతిరేక ప్రసంగాలు చేస్తుంటారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్‌లు, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారని చెప్పారు. భారత సంస్కృతిని గౌరవించే పార్టీ గణపతి పూజను అగౌరవపరచదని, కాంగ్రెస్ పార్టీకి గణపతి పూజతోనూ సమస్య ఉందని విమర్శించారు. తాను గణపతి పూజకు వెళ్లడంతో దీన్ని వారు సమస్యగా భావిస్తున్నారని చెప్పారు. ఇవాళ మహారాష్ట్రలోని వార్ధాలో పర్యటించిన ప్రధాని మోదీ రాష్ట్ర ప్రభుత్వ ఆచార్య చాణక్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పథకాన్ని ప్రారంభించారు. అలాగే, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత మహారాష్ట్ర ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో మోదీ మాట్లాడుతూ.. మహారాష్ట్ర మొత్తం గణేశ్ చతుర్థిని జరుపుకుంటుంటే, కర్ణాటకలో మాత్రం గణేశుడి విగ్రహాన్ని పోలీసు వ్యానులో ఎక్కించారని చెప్పారు. దీనిపై దేశ మొత్తం బాధపడుతుంటే కాంగ్రెస్ మిత్రపక్షాలు మాత్రం నిశ్శబ్దంగా ఉంటున్నాయని నరేంద్ర మోదీ అన్నారు. హిందూ సంప్రదాయాలను పణంగా పెడుతూ, బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ తన తీరును కొనసాగిస్తోందని చెప్పారు. కాగా, కొన్ని నెలల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది.

# ఉపాధి ఓకే.. నైపుణ్యాలేవి..

### దేశంలోని ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో నైపుణ్యాల లేమి
### ఇంజనీరింగ్ రంగంలో 60 శాతం కంటే ఎక్కువగా ఉద్యోగావకాశాలు
### ప్రముఖ రిక్రూటింగ్ కంపెనీ టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌షిప్ నివేదిక వెల్లడి



అమరావతి: దేశంలోని ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో ఉపాధికి తగిన నైపుణ్యాలు కొరవడుతున్నాయి. ఇంజనీరింగ్ రంగంలో గ్లోబల్ పవర్‌హౌస్‌గా భారతదేశం కీర్తి గడిస్తున్నా.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరగడం లేదు. పారిశ్రామిక, ఐటీ సంస్థల డిమాండ్ తీర్చడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని సాధించలేకపోతున్నారు. ఏటా దేశంలో 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు డిగ్రీ పట్టాలు తీసుకుని బయటకు వెళ్తుంటే.. వారిలో కొందరికే ఉపాధి దొరుకుతోంది. ఈ క్రమంలోనే దేశంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల సంఖ్యకు, ఉపాధికి మధ్య గణనీయమైన అంతరం కొనసాగుతోంది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ప్రోగ్రామ్‌ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, నాణ్యమైన విద్య లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లాభాపేక్షతో కూడిన యాజమాన్యాలు, నైపుణ్య విద్య లేకపోవడం, రోట్–లెర్నింగ్ పద్ధతులపై దృష్టి పెట్టడం, అధ్యాపకుల కొరత ఉన్నత విద్యను వేధిస్తున్న ప్రధాన సమస్యలుగా మారాయి.

### నైపుణ్య లేమికి కారణాలివీ..

' పాత సిలబస్‌తోనే పాఠాలు: కోర్సు కంటెంట్ ఉపాధి తర్వాత ఉద్యోగ పరిశ్రమలో వాస్తవికతకు సహాయపడేలా ఉండటం లేదు. మార్కెట్‌కు ఏది అవసరమో భారతీయ విద్య అందించలేకపోతోంది. ' నాణ్యమైన అధ్యాపకుల కొరత: భారతదేశంలో 33వేల కంటే ఎక్కువ కళాశాలలు ఇంజనీరింగ్ డిగ్రీలు మంజూరు చేస్తున్నాయి. ఈ విద్యాసంస్థలన్నిటికీ నాణ్యమైన ఉపాధ్యాయులు లేరు. బహుళజాతి కంపెనీలు, చిన్న ఇంజనీరింగ్ కంపెనీల్లో వడపోత తర్వాత అధ్యాపకుల ఎంపిక జరుగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల్లో మాదిరిగా కాకుండా భారతీయ అధ్యాపకులు తెలివైన విద్యార్థులను సృష్టించే నైపుణ్యాలను అందించలేకపోతున్నారు. విద్యావంతులైన ఇంజనీర్లు ఉపాధ్యాయ వృత్తిలో అభిరుచితో కాకుండా జీవనోపాధి కోసమే చేరుతున్నారు. ' ఆవిష్కరణలు, పరిశోధన లేకపోవడం: విద్యార్థులు తమను తాము నిరూపించుకునేందుకు, ఆలోచించడానికి తగినంతగా ప్రేరణ లభించడం లేదు. ' తప్పు విద్యా విధానం: సెమిస్టర్ విధానంతో నిరంతరం విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పట్టడానికే పరిమితమై మూల్యాంకన ప్రక్రియపైన, నిరంతర అభ్యాసంపైన ఆసక్తి చూపడం లేదు. వారు మంచి గ్రేడ్‌లను మాత్రమే కోరుకుంటున్నారు.' నైపుణ్యం–ఆధారిత విద్య లేకపోవడం: నైపుణ్యం ఆధారిత విద్య ఉండటం లేదు. ఇంజనీరింగ్ విద్యార్థులు వాస్తవ ప్రపంచంలో ఎదుర్కొనే సమస్యల ఆధారంగా శిక్షణ పొందటం లేదు. ' సరైన ఆంగ్ల నైపుణ్యాలు లేకపోవడం: ఇంగ్లిష్ కమ్యూనికేటివ్ నైపుణ్యాలు లేకపోవడం, విశ్లేషణాత్మక, పరిమాణాత్మక నైపుణ్యాలు నిరుద్యోగానికి కారణం అవుతున్నాయి. అంతర్జాతీయ కస్టమర్లతో కమ్యూనికేట్ చేయాల్సిన ఐటీ ఉద్యోగులకు ఇంగ్లిష్ పరిజ్ఞానం తప్పనిసరి. ప్రస్తుత ఉద్యోగ పరిశ్రమలో సాఫ్ట్ స్కిల్స్ చాలా ముఖ్యమైనవిగా మారాయి.

### అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ అనివార్యం

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి వృత్తిపరమైన శిక్షణతోనే సాంకేతిక విద్యను జత చేయాలని టీమ్‌లీజ్ నివేదిక పేర్కొంది. తద్వారా యువ ఇంజనీర్లు తొలిరోజు నుంచీ పరిశ్రమల్లో పని చేయడానికి సిద్ధంగా ఉంటారని చెబుతోంది. అందుకే అప్రెంటిస్ షిప్, ఇంటర్న్‌షిప్ అనివార్యంగా చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. వాస్తవానికి కంపెనీలు ఉద్యోగులను ఎంపిక చేసుకున్న తర్వాత శిక్షణ కోసం వారిపై ఎక్కువ ఖర్చు చేయకూడదని భావిస్తున్నాయి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లోని సమస్యలతో పాటు ఇంగ్లిష్ భాషకు సంబంధించిన సమస్యలు ఉద్యోగానికి అడ్డంకిగా మారుతున్నాయి. ఇక్కడ టైర్–1 నగరాల నుంచి వచ్చే విద్యార్థులతో పోలిస్తే టైర్–2 నగరాల నుంచి వచ్చిన విద్యార్థులకు తక్కువ ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి. టైర్–2 నగరాల్లోని విద్యార్థులకు 24 శాతం తక్కువ ఉద్యోగ అవకాశాలతో పాటు జీతంలోనూ చాలా వ్యత్యాసం ఉంటోంది.

### 15 లక్షల్లో 10 శాతం మందికే ఉద్యోగాలు

ప్రముఖ రిక్రూటింగ్ కంపెనీ టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌ప్ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకొస్తుంటే.. వారిలో కేవలం 10 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు దక్కుతున్నాయని పేర్కొంది. దేశంలో ఇంజనీరింగ్ రంగంలో 60 శాతం కంటే ఎక్కువగా ఉద్యోగావకాశాలు ఉంటే.. వాటిలో 45 శాతం మందికి పైగా పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. వాస్తవానికి పరిశ్రమలు సైబర్ సెక్యూరిటీ, ఐటీ, రోబోటిక్స్, డేటా సైన్స్ వంటి డొమైన్‌లలో నైపుణ్యాన్ని ఎక్కువగా కోరుకుంటున్నాయి. దీనికితోడు కృత్రిమ మేధ (ఏఐ)తో పోటీపడి పని చేయాల్సిన పరిస్థితుల్లో విద్యార్థులు సంప్రదాయ విద్య ఒక్కటే నేర్చుకుంటే సరిపోదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. వచ్చే రెండు మూడేళ్లలో 'ఏఐ', కట్టెడ్జ్ సాంకేతికతలో అధునాతన నైపుణ్యాలు కలిగిన సుమారు 10 లక్షల మంది ఇంజనీర్లు అవసరమని ప్రభుత్వేతర ట్రేడ్ సంస్థ 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్–సర్వీస్ కంపెనీస్' (నాస్కామ్) అంచనా వేసింది. డిజిటల్ ప్రతిభలో డిమాండ్–సరఫరా అంతరం ప్రస్తుతం 25 శాతం నుంచి 2028 నాటికి 30 శాతానికి పెరుగుతుందని అభిప్రాయపడింది. ఏఐ, ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్ పరిశ్రమల్లో వస్తున్న మార్పులు సైతం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు సాధించడంలో సవాల్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బడి.. ఇక త్రీడీ!

### రాష్ట్రంలోని సర్కారీ స్కూళ్లలో డిజిటల్ విద్యకు ఏర్పాట్లు
### వర్చువల్ రియాలిటీ, త్రీడీ విధానాల్లో పాఠాల బోధన
### ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడుల్లో హైటెక్ హంగులు
### గతంలోనే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచనలు...
### రాష్ట్రంలో అమలు చేయడంపై ప్రభుత్వం ఫోకస్
### అవసరమైన మౌలిక సదుపాయాలు, ఏర్పాట్లపై పరిశీలన
### నిపుణులతో పలు దఫాలుగా చర్చలు జరపనున్న అధికారులు



హైదరాబాద్: క్లాస్ రూంలో తాజ్‌మహల్ పాఠం చెప్పడం కాదు.. తాజ్‌మహల్ పక్కనే ఉండి వివరిస్తున్నట్టుగా ఉంటే.. విత్తనం మొలకెత్తే దగ్గర్నుంచి.. చెట్టుగా మారి.. పూలు, కాయడం మొత్తాన్ని ప్రత్యక్షంగా చూసిన అనుభూతి వస్తే.. విద్యార్థులకు ఈ థ్రిల్లే వేరు. సబ్జెక్ట్‌పై మంచి అవగాహన రావడమేకాదు, చదువుకోవడం, నేర్చుకోవడంపై మరింత ఆసక్తి కలగడమూ ఖాయమే. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలోనే ఈ తరహా డిజిటల్ బోధన అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు వర్చువల్ రియాలిటీ (వీఆర్), త్రీడీ విధానాల్లో పాఠాలు బోధించే ఏర్పాట్లపై రాష్ట్ర సర్కారు దృష్టిసారించింది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్లపై పరిశీలన జరుపుతోంది. నూతన విద్యా విధానంలో భాగంగా దీనిని అమల్లోకి తీసుకురానుంది. ఇటీవల రాష్ట్రంలో డిజిటల్ విద్యా బోధనపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా.. అధికారుల నుంచి ప్రభుత్వం నివేదిక కోరింది. విద్యాశాఖ అధికారులు డిజిటల్ బోధనకు గల అవకాశాలు, అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరిస్తున్నారు. నిపుణులతో చర్చించి నివేదిక రూపొందించేందుకు సిద్ధమవుతున్నారు.

### రెండేళ్ల కిందటి నుంచే ప్రయత్నాలు

వర్చువల్ రియాలిటీ, త్రీడీ వంటి డిజిటల్ బోధన వల్ల విద్యలో నాణ్యత పెరుగుతుందని కేంద్ర అధ్యయనాలు తేల్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు సర్కారీ బడుల్లో అత్యాధునిక సాంకేతికత సమకూర్చుకుని, డిజటల్ బోధనను అమలు చేయాలని కేంద్రం కోరింది. ఇందుకోసం అయ్యే వ్యయంలో 60శాతం భరిస్తామని ప్రకటించింది. వాస్తవానికి ఈ ప్రయత్నం 2022లోనే మొదలైంది. అవసరమైన మౌలిక వసతులనూ గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్యపై రెండేళ్ల క్రితం కొంత కసరత్తు జరిగింది. త్రీడీ విద్యను రెండు స్కూళ్లలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. కానీ ప్రతిపాదనల దశలోనే అది ఆగిపోయింది.

### ఆధునిక విద్యకు ఎన్నో అవసరాలు!

స్కూళ్లలో డిజిటల్ బోధనకు 75 అంగుళాల మానిటర్లు అవసరం. కంప్యూటర్లు, వర్చువల్ రియాలిటీ, త్రీడీ పరికరాలతో కూడిన స్మార్ట్ క్లాస్‌రూంలు, మెటల్ ఫ్రేమ్ కూడిన బోర్డ్, పాఠ్యాంశాల బోధన కోసం యాప్‌లు, ట్యూబ్‌లైట్లు, గ్రీన్‌బోర్డ్‌లు, విద్యుత్ అంతరాయంతో ఇబ్బంది రాకుండా యూపీఎస్‌లు వంటివి అవసరం. దీనికితోడు వేగవంతమైన ఇంటర్నెట్, వైఫై తప్పనిసరి. విద్యార్థులకు కావాల్సిన ఆడియో, వీడియో, త్రీడీ చిత్రాలు, గ్రాఫ్‌లు, మ్యాప్‌లు, వీడియోలను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఉండాలి. యానిమేషన్, త్రీడీ చిత్రాలను ఉపయోగించే సాంకేతికత ఉండాలి.

### కొత్త టెక్నాలజీలతో సులువుగా..

ఇప్పుడు డిజిటల్, త్రీడీ, వర్చువల్ విద్యా బోధన సులువుగా మారిందని నిపుణులు తెలిపారు. గతంలో ప్రొథీయమ్ బోర్డ్ వాడాల్సి వచ్చేదని.. దానితో ఒక్కో బడికి రూ.25 లక్షల దాకా వెచ్చించాల్సి వచ్చేదని.. ఇప్పుడు తక్కువ ఖర్చయ్యే కొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం ప్రొజెక్టర్, స్మార్ట్ టచ్ స్క్రీన్ టీవీలను వాడుతున్నారని.. బోధనకోసం వాడే కంటెంట్‌ను బడిలోని కంప్యూటర్‌లోనే ఇన్‌స్టాల్ చేయడానికి వీలుందని వెల్లడించారు. బోధన కంటెంట్ ఉచితంగా కూడా దొరుకుతుందని.. కాకపోతే స్థానికతను దృష్టిలో ఉంచుకుని కంటెంట్ రూపొందించుకుంటే సరిపోతుందని స్పష్టం చేశారు. కంటెంట్‌ను తగిన మెళకువలతో అందిస్తే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.

### సూచనలు, అంచనాలివీ..

6 నుంచి 10 తరగతుల వరకు రికార్డు చేసిన డిజిటల్ కంటెంట్‌ను ఇంటర్నెట్ సాయంతో వినేలా చేయవచ్చు. టీచర్లు చెప్పే లైవ్ పాఠాలు ఇంటివద్దే వినే, చూసే వీలుంటుంది. ప్రతి పాఠశాలలో రెండు డిజిటల్ క్లాస్ రూంలను ఏర్పాటు చేయాలి. ఇందులో ప్రొజెక్టర్, కంప్యూటర్లు, డిజిటల్ తెర, ఇంటరాక్టివ్ వైట్ బోర్డులు.. ఇలా మొత్తం 25 ఎలక్ట్రానిక్ పరికరాలు అమర్చాల్సి ఉంటుంది. ప్రయోగాత్మక పరిశీలన కోసం రాష్ట్రంలో 3 వేల స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులోనే వర్చువల్, డిజిటల్, త్రీడీ పాఠాలు చెప్పవచ్చు. ఒక్కో స్కూల్‌కు రూ.10 లక్షల వరకూ ఖర్చు అవుతుందని అంచనా. ఇలా మొత్తంగా 300 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని విద్యాశాఖ అంచనా వేసింది.

### ఇంటర్నెట్, ఇతర వసతులు కల్పించాలి


మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ విద్యను ప్రవేశపెట్టడం స్వాగతించాల్సిన అంశం. ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన ముఖ్యం. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో స్కూళ్లకు ఇంటర్నెట్ నెట్ సదుపాయం లేదు. కొన్నిచోట్ల వేగం సరిగారాదు. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలి. డిజిటల్ విద్యా బోధన వల్ల ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది.

పింగిలి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

### లోకల్ కంటెంట్ అవసరం

డిజిటల్, త్రీడీ విద్యా బోధన ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలనే మారుస్తుంది. అయితే ఎక్కడి నుంచో పాఠాలు దిగుమతి చేసుకుంటే లాభం లేదు. జాతీయ స్థాయిలో రూపొందించిన పాఠాలు. స్థానిక పరిస్థితులను ప్రతిబింబించేలా వీడియోలు, యానిమేషన్ ఉండాలి. దీనిపై రాష్ట్రంలో కొన్ని సంస్థలు పనిచేస్తున్నాయి. వాటి భాగస్వామ్యాన్ని తీసుకోవాలి. విద్యార్థులకు పాఠం చెప్పే సమయంలోనే డిజిటల్, త్రీడీ విధానాలను వినియోగించాలి. కేవలం రివిజన్ సమయంలో వాడితే ప్రయోజనం ఉండదు.

# బీసీగణనా.. కులగణనా



కొన్ని నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం, బిహార్ రాష్ట్రంలో చేపట్టిన కులగణనకు సంబంధించిన ప్రధాన అధికారి అయిన ఐ.ఏ.ఎస్. అధికారి రాజేందర్‌ను ఆహ్వానించి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించింది. బిహార్ పరిణామాలను ఆయన సవివరంగా వివరించడంతో తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చింది. అప్పటికే వకుళాభరణం కమిషన్ ప్రభుత్వానికి సూచించిన సిఫారసుల మేరకు మంత్రి మండలి సైతం కులసర్వేకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వం శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించుకున్నది. అందుకు అనుగుణంగా జీవోఎంఎస్. నెం. 26ను మార్చి 15న ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఇది ఇంతవరకు సవ్యంగానే ముందుకు సాగింది. కానీ ఆ తర్వాత ప్రభుత్వం జీవో ఇచ్చిన విషయాన్ని విస్మరించింది. జీవో విడుదల చేసి ఇప్పటికీ సుమారు ఆరు నెలలు దాటవస్తున్నా.. కులసర్వేకు సంబంధించిన నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రభుత్వం ఎలాంటి ముందడుగు వేయలేదు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్‌కు కొత్త పాలక మండలిని నియమించింది. ఈ కమిషన్‌నే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్‌ల శాతాన్ని నిర్ణయించడానికి వీలుగా నియమించినట్టు జీవోలో తెలిపింది. దీంతో కులగణన అంశం మాటేమిటని బీసీ సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.

### ఈ నేతలకు స్పష్టతనివ్వాలి!

స్థానిక సంస్థల ఎన్నికలను ఓటర్ల జాబితా పద్ధతిలో నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియా చిట్‌చాట్‌లలో చెప్పినా.. బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని బహిరంగ సమావేశాలలో ప్రకటిస్తున్నారు. దీని కారణంగానే ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇటీవలి బీసీ కమిషన్ జీవోలో కేవలం బీసీ కులాల సర్వే అంటున్నారు. మరి ముఖ్యమంత్రి, మంత్రులు దీనిపై పూర్తి భిన్నమైన ప్రకటనలు ఎందుకు చేస్తున్నారు? ప్రభుత్వానికి నిర్మాణాత్మక విధాన నిర్ణ యాలు ఉండాలి. సమిష్టిగా మంత్రిమండలిలో చర్చించుకుని దరిమిలా, ప్రభుత్వ పాలసీని ప్రజలకు తెలియపరచాలి. కులగణన వలన అందుబాటులోకి వచ్చే గణాం కాలు, సమాచారం ఆధారంగా చర్యలను చేపడితే సమాజంలో అంతరాలు తగ్గడానికి, అభివృద్ధిని అందుకోని వర్గాలను ప్రగతి పథంలోకి తీసుకురావడానికి గొప్ప అవకాశంగా తీసుకొని ప్రభుత్వం తన ప్రణాళికలను కొనసాగించాలి.

### కుల సర్వే చేయడమే బెటర్!

కులగణన వెంటనే చేపట్టాలని రాష్ట్రంలో క్రమంగా ఉద్యమాల తీవ్రత పెరుగుతూనే ఉంది. ఆమరణ దీక్షల స్థాయికి చేరుకుంది. కులసంఘాల నేతలకు దీనిపై ఒక స్పష్టత ఇస్తే అనవసర ఆందోళనలు దూరమవుతాయని గట్టిగా నమ్ముతున్నాం. రేవంత్ ప్రభుత్వం కులగణన చేస్తామని జీవో ఇచ్చి జాప్యం చేయడం సరైన పద్ధతి కాదు. అందుకే వీలైనంత తొందరగా రాష్ట్రంలో మొత్తం జనాభా కులసర్వేకు ప్రభుత్వం ముందుకు రావాలి. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టబోయేది కేవలం బీసీ కులాల సర్వేనా? లేదా మొత్తం కుల సర్వేనా? సమాజానికి స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజల్లో అనవసర గందరగోళాన్ని సృష్టించిన వాళ్లమవుతాం.

## చిత్తూరు జిల్లాను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా..



**అమరావతి,:** రాబోయే ఐదేళ్లలో చిత్తూరు జిల్లాను సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటాను అన్నారు మంత్రి నారా లోకేష్.. యువగళం 100 కిలో మీటర్లు పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేను అన్నారు.. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆరోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు. నా పాదయాత్రను అడ్డుకునేందుకు జీవో 1 విడుదలచేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, వారి ప్రయత్నాలు విఫలం అయ్యాయి.. యువగళం దిగ్విజయం అయ్యిందన్నారు.. యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు 5 కోట్ల మంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదని వ్యాఖ్యానించారు మంత్రి నారా లోకేష్. కాగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తొలిసారి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు మంత్రి నారా లోకేష్.. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడం భాగంగా రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్.. బంగారుపాలెం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. దీని తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను, నూతనంగా నిర్మించిన ఔట్ పేషెంట్ విభాగంను ప్రారంభించారు. డయాలసిస్ పేషంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసు కుంటున్నారు లోకేష్.. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ సిరి, జిల్లా కలెక్టర్ సుమిత కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, జేసీజీ విద్యాధరి, కంచర్ల శ్రీకాంత్, పూతలపట్టు, పలమనేరు, నగరి, చంద్రగిరి శాసన సభ్యులు కె.మురళి మోహన్, ఎన్.అమరనాథ్ రెడ్డి, జి. భాను ప్రకాష్, పులివర్తి నాని, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరో అల్పపీడనం.. ఏపీకి భారీ వర్ష సూచన..!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భారీ వర్షాలు కురుస్తాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.. ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడన ప్రాంతం ఉండగా.. 23 నాటికి మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది.. అల్పపీడనం బలపడి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్రల తీరానికి చేరుతుందని అంచనా వేస్తున్నారు అధికారులు.. అయితే, ఇది రుతుపవనాలు ముగింపు సీజన్‌లో ఆఖరి అల్పపీడనంగా అంచనా వేస్తున్నారు.. దీని ప్రభావంతో.. ఇవాళ ఉత్తరాంధ్రలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశముంది.. ఈ సమయంలో 30–40 కిలోమీటర్ల వేగంతో ఉపరితల గాలులు వీస్తాయని వెల్లడించారు అధికారులు.. ఇక, ప్రస్తుతం తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి వ్యాపించి ఉండగా.. 21వ తేదీన ఉత్తర అండమాన్ సముద్రం, పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని పేర్కొంది.. ఇది వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని.. ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 23 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది ఐఎండీ.. ఈ క్రమంలో 23వ తేదీ వరకు కోస్తా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.. ఏలూరు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఎన్టీఆర్, శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కోనసీమ, అనకాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంటుందని అంచనా వేసింది అమరావతి వాతావరణ కేంద్రం.. అయితే.. ఇప్పటికే రాష్ట్రాన్ని భారీ వర్షాలు.. వరదలు అతలాకుతలం చేశాయి.. బుడమేరు సృష్టించిన బీభత్సంతో విజయవాడ అతలాకుతలం అయిన విషయం విదితమే.. కాగా, మరోసారి వాతావరణశాఖ హెచ్చరికలు టెన్షన్ పెడుతున్నాయి.

## దసరా సెలవులు.. ఎప్పటి నుంచో తెలుసా...





**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు సర్కార్ శుభవార్త అందించింది. తాజాగా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు దసరా పండుగ సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఈ ఏడాది దసరా సెలవులు 13 రోజులు. అంటే అక్టోబర్ 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అక్టోబర్ 15 నుంచి పాఠశాలలు పున:ప్రారంభమవుతాయని విద్యాశాఖ ప్రకటించింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి కావడంతో అప్పటి నుంచి బతుకమ్మ, దసరా సెలవులు ఉంటాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. లేకుంటే రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు అక్టోబర్ 1 నుంచి సెలవులు ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించగా.. అక్టోబరు 15న పునఃప్రారంభం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమాచారం అందించినట్లు తెలుస్తోంది. దీంతో సెలవులు రాగానే అన్నీ విద్యార్థులు ఆనందంగా పట్టణాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కాగా.. రాష్ట్రంలో దసరా సెలవుల అనంతరం మళ్లీ విద్యాసంస్థలకు డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు ఉంటాయని, ఆ తర్వాత వచ్చే ఏడాది జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని పేర్కొంది. ఏప్రిల్ 23, 2025 పాఠశాలలు కొనసాగుతాయని, ఆపై పదో తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నాటికి పూర్తవుతాయని తెలిపింది. పదో తరగతి వార్షిక పరీక్షలు 2025 మార్చిలో నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## వైసీపీకి కేతిరెడ్డి గుడ్‌బై..! క్లారిటీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే..



**అమరావతి,:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వలసల పర్వం కొనసాగుతోంది.. నిన్నటికి నిన్నే సీనియర్ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.. వైసీపీకి గుడ్‌బై చెప్పి.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో సమావేశం అయ్యారు.. ఇక, మాజీ ఎమ్మెల్యే ఉదయభాను కూడా జనసేనలో చేరేందుకు సిద్ధం అయ్యారు.. ఈ తరుణంలో.. మరికొందరు నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి.. పార్టీలో కీలకంగా ఉన్న నేతలు సైతం.. వైసీపీని వీడుతారనే ప్రచారం సాగుతోంది.. అందులో భాగంగా.. అనంతపురం జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కూడా పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.. అయితే, పార్టీ మార్పు ప్రచారంపై సోషియల్ మీడియా వేదికగా స్పందించారు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.. తాను పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు వైసీపీ నేత కేతిరెడ్డి. 35 ఏళ్లుగా వైఎస్ ఫ్యామిలీతోనే ఉంటున్నామని.. ఇకపై కూడా ఆ కుటుంబంతోనే కలిసి నడుస్తామని పేర్కొన్నారు కేతిరెడ్డి. రాజకీయాల్లో ఉన్నంతవరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ వెంటే ఉంటానంటూ క్లారిటీ ఇచ్చారు.. ఎల్లవేళలా జగన్ కుటుంబానికి తోడుగా ఉంటాం. వైఎస్ జగన్ కుటుంబ సభ్యులే బయటకు వెళ్లారు.. కానీ, మా ప్రయాణం మాత్రం జగన్‌తోనే అన్నారు.. పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదు.. నన్ను నమ్ముకున్న వారి కోసమే రాజకీయాలు చేస్తున్నాను అంటూ స్పష్టం చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.

# సమాజాన్ని సర్జరీ చేసే పని.. నిరంతరంగా జరగాల్సిందే!




ఆర్.జి కర్ ఆసుపత్రిలోని అరాచకత్వం దేశం మొత్తం ప్రజల్ని కదిలించింది. ప్రపంచాన్ని కదిలించింది. బాధితురాలి మీద జరిగిన ఘోర హింస సమస్త ప్రజానీకం గుండెల్ని పిండి చేసింది. క్రూరమైన, పాశవికమైన దాడి సభ్య సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. ఈ నేరానికి శిక్ష పడాల్సిందే. అందులో సందేహం లేదు. అయితే ఈ మొత్తం చర్య వెనుక మనిషి వ్యక్తిగతంగా మాత్రమే కారణం అవుతాడని ఎలా చెప్పగలం? వ్యక్తి కోణం నుండి బయటకు జరిగి, కాస్త సమాజం ఫ్రేమ్‌లో అతికించి చూస్తే, ఆయా వ్యక్తుల వెనుక వ్యవస్థాగత వైఫల్యాలు ఎంతవరకు ప్రభావితం చేస్తున్నాయో అర్థం అవుతుంది. ఈ కేస్‌లో అరెస్ట్ అయిన నిందితుడు ఒక సైకోగా తెలుస్తోంది. పోర్న్ వీడియోలకు పూర్తిగా బలైపోయాడని తెలుస్తోంది.. ఆ మధ్య ఒక 12వ తరగతి అమ్మాయి ట్యూషన్ నుండి వస్తోంది. పక్కనే అమ్మాయి తల్లి కూడా ఉంది. తన ప్రేమ ప్రపోజల్ని తిరస్కరించిందని ఆ అమ్మాయి మీద అబ్బాయి అత్యంత దారుణంగా కత్తితో ఎటాక్ చేసాడు. రక్తపాతంతో చావు బతుకుల మీద అమ్మాయి రోడ్డు మీద అందరి ఎదురుగా విలవిల్లాడుతోంది. అమెరికాలో అయితే, పిల్లలు మరింత ముందుకు ఎదిగారు. ఏకంగా తుపాకీ తీసుకొని మాస్ షూటింగ్‌కి పాల్పడుతున్నారు. పిల్లల్లో పెరుగుతున్న ఈ అగ్రెసివ్‌నెస్‌కి కారణం ఏమిటి?

### హింసను ఎంజాయ్‌మెంట్‌గా చేస్తే..

డిజిటల్ ప్రపంచంలో వస్తున్న విపరీతమైన మార్పు పిల్లలలోనూ, యువతలోనూ అనూహ్యమైన ప్రభావం చూపుతోంది. గేమింగ్ పరిశ్రమ ఒకవైపూ, పోర్న్ పరిశ్రమ మరో వైపూ సున్నితమైన మానవతా విలువలని ఛిద్రం చేస్తున్నాయి. పిల్లలు హింసాత్మక వీడియో గేమ్స్ ఆడుతున్నారు. వివిధ రకాల ఆయుధాల వాడకం ఆ గేమ్స్‌లో నడు స్తుంది. గేమ్‌లో నిలదొక్కుకోవాలంటే అవతలి వ్యక్తిని చంపాలి. అవతలి వ్యక్తి మీద విపరీతమైన ఆయుధాలు ప్రయోగించి అవ తలి ప్రత్యర్థిని చంపాలి. అలా చంపుతూ ఉంటేనే వారికి రివార్డ్స్ దొరుకుతుంటాయి. చంపడం అన్నది ఒక పాజిటివ్ లక్షణంగా ఈ వీడియో గేమ్‌లో ఈ అబ్బాయిలు, అమ్మాయిలు చూస్తున్నారు. అంతేకాదు. ఇంగ్లిషులో తిట్లు కూడా నేర్చుకుంటారు. వీలైనంత ఎక్కువ హింసను ఎక్కువ తీవ్రతలో ఎంజాయ్ చేస్తున్నారు. %వీ% రేటెడ్ గేమ్స్ (పెద్దవాళ్లు మాత్రమే చట్టపరంగా ఆడగలిగేవి) కూడా టీనేజీ పిల్లలు ఆడడంలో నియంత్రణ కనిపించడం లేదు. గేమింగ్ పరిశ్రమలో కూడా విపరీతంగా లాభాలు ఉండ టం కారణంగా, ఈ గేమ్స్ మొదటికంటే రియలిస్టిక్‌గా ఉండడానికి టెక్నాలజీతో అందంగా ప్యాక్ చేస్తున్నారు. ఆయా దేశాల పిల్లలు వాడే అవాంఛనీయమైన పదాలు, ప్రవర్తన, భాషతో పిల్లలు ప్రభావితం అవుతున్నారు. దీంతో పిల్లలు విద్యాలయాల్లో అగ్రెసివ్‌గా ప్రవర్తిస్తున్నారు. వర్చువల్ ప్రపంచంలో వీరు చూసేదే నిజ జీవితంలో ప్రయోగం చేస్తున్నారు. వీడియో గేమింగ్ పరిశ్రమ సాధారణ పరిశ్రమ కాదు. వేల కోట్ల వ్యాపారం ఇందులో ఉంది. 2022లో 347 బిలియన్ల డాలర్ల వ్యాపారం ఒక్క గేమింగ్ పరిశ్రమ నుండే ఉంది.

### వారే హింస కోరుకుంటున్నట్టు..

జుగుప్సాకరమైన పోర్న్ ప్రపంచంలోకి వస్తే, అమ్మాయిలని ఎలా ప్రొజెక్ట్ చేస్తున్నారు అంటే తమపై అత్యాచారం చేయమని అమ్మాయిలే కోరుతున్నట్టు గ్లోరిపై చేసే పోర్న్ ప్రపంచం ఇప్పుడు, ప్రజల, యువత చేతి వేళ్ల మీద ఉంది. 'అమ్మాయిల మీద లైంగిక హింస ఇలా సరైనదే. అమ్మాయిలు ఇలానే కోరుకుంటున్నారు' అన్నట్టు తప్పుడు విలువలు ఈ ప్రపంచం అందిస్తుంది. లైంగిక తృప్తి అనేది హింసతో వస్తుందనీ, అవతలి మహిళను ఎంతగా హింసిస్తే అంత గా ఆనందం వస్తుందనీ తప్పుడు విలువల్ని ఈ పోర్న్ ప్రపంచం అందిస్తుంది. దంపతుల మధ్య ఉండాల్సిన ప్రేమపూర్వకమైన, సున్నితమైన, అత్యంత సహజమైన లైంగిక సంబంధం బదులు వర్చువల్ ప్రపంచం అందుకు భిన్నంగా లైంగిక సంబంధాలలో హింసను గ్లోరిఫై చేస్తోంది. అదే సరైనది అని నమ్మేంతగా బ్రెయిన్ వాష్ చేస్తోంది. పోర్న్ ప్రపంచానికి బానిసగా మారిన భర్తల చేతుల్లో ఎంతమంది స్త్రీలు నిశ్శబ్దంగా నలిగిపోతున్నారో? అందుకు బలైన యువత వాస్తవ జీవితంలోకి వచ్చేటప్పుడు వాస్తవ జీవితానికి, వర్చువల్ జీవితానికి మధ్య తేడా మరిచిపోయి వారు మరింత మానసిక రోగులుగా మిగులుతున్నారు. సున్నితత్వం పోయి కర్కశత్వం పెరుగుతోంది. ఇదంతా వ్యవస్థాగతమైన వైఫల్యం కాదంటామా?


### అంతర్జాలం చేతివేళ్లలో..

ప్రపంచీకరణ పవనాల రాకతో ఈ రుగ్మత మరింత పెరిగింది. 1990ల నుండి మన దేశం విదేశీ పెట్టుబడులకు స్వాగత గీతం పలికింది. ఆర్థిక సరళీకరణలతో పెట్టుబడులతో పాటు, విదేశాల టెక్నాలజీ కూడా అడుగుపెట్టింది. డిజిటల్ టెక్నాలజీతోపాటు సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధితో సేవల్లో ఎన్నో ప్రయోజనాలు ప్రజలు పొందారు. ఇదో ప్లస్ పాయింట్. ఉదయాన్నే బ్యాంకుల తలుపు తట్టకుండానే మొబైల్‌నే బ్యాంకుగా మార్చేసుకొని ఆర్థిక లావాదేవీలను నిరాటంకంగా చేసుకోగలుగుతున్నాం. జియో ఉచిత సేవల తో అంతర్జాలం కొత్త ప్రపంచం నేడు ప్రజల చేతుల్లోకి వచ్చింది. ఎక్కడో ఆడుకున్న వీడియో గేమ్స్ నేడు మొబైల్‌లోకి వచ్చాయి. ఎక్కడో ఉన్న నీలి చిత్రాలు నేడు చేతి వేళ్ల మధ్య ఉన్న మొబైల్‌లోకి ప్రవేశించాయి. మూడు దశాబ్దాలలోనే మొత్తం సంస్కృతి, సామాజిక వ్యవస్థ తారుమారు అయింది. కొత్త జనరేషన్‌నీ విపరీతంగా ప్రభావితం చేసింది. సందిగ్ధంలో పడేసింది. తల్లిదండ్రులు కూడా నిస్సహాయంగా మిగలడం బాధాకరం.

### చట్టం పని చట్టం చేసినా..

ఇలా చూస్తే అటు గేమింగ్ పరిశ్రమ, ఇటు పోర్న్ పరిశ్రమ వ్యాపార ప్రపంచంలో విపరీతమైన లాభాలను సంపాదిస్తూ వారి ప్రపంచాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లేలా చేసుకుంటూ మన దేశ ప్రజల యువతని, పిల్లల్ని వధ్య శిల మీదకు పంపించేస్తున్నారు. కాబట్టి ఏదైనా ఒక నేరం జరిగినప్పుడు నిందితుడికి శిక్ష వేయమనడం అన్నది ఒకానొక డిమాండ్. అయితే, చట్టం దగ్గర మాత్రమే ఆగిపోతే సమాజంలో మార్పు రాదు. అనారోగ్యకరమైన సమాజం మాత్రమే నేరస్తులను సృష్టిస్తుంది. ఈ సమాజాన్ని ఆరోగ్యకరంగా మార్చాల్సిన అవసరం ఉంది. అప్పుడే నేరస్తులు కూడా తగ్గుతారు. చట్టం పని చట్టం చేసుకోనిద్దాం. కానీ దాని పక్కనే సమాజాన్ని సర్జరీ చేసే పని నిరంతరంగా జరగాల్సిందే.

# ఆర్థిక నష్టంలో పెన్షనర్లు!



పింఛను పొందే సమయంలో సాధారణంగా ఉద్యోగులు తమ పింఛనులో 40% మొత్తాన్ని కమ్యూట్ చేస్తారు. దానికి బదులుగా ఒక ఏక మొత్తాన్ని పొందుతారు. కమ్యూట్ చేయబడిన మొత్తం ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఉద్యోగి పెన్షన్ నుండి 15 సంవత్సరాల పాటు, అంటే 180 నెలల పాటు ప్రభుత్వం వెనక్కి రాబట్టుకుంటుంది. ఈ 15 సంవత్సరాల రికవరీ కొన్ని అంశాలైన ద్రవ్యోల్బణం, మోర్టాలిటీ రేటు, జీవన ప్రమాణం, కమ్యూటేషన్ కారకం ఆధారంగా ఉంటుంది. 2008లో భారత ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉన్న కమ్యూటేషన్ పట్టికలను సవరించింది. ఈ పట్టికలను 2010లో తెలంగాణ (అప్పటి ఏపీ)లో అనుసరించింది. 2010 జనవరి వరకు కమ్యూటేషన్ కారకం 10.46 ఉండగా, 2010 ఫిబ్రవరి నుండి అది 8.371కి తగ్గింది. కమ్యూటేషన్ కారకం తగ్గినప్పటికీ, రికవరీ కాలం మాత్రం అలాగే ఉంది. 2010 కు ముందు పదవీ విరమణ చేసిన వారు, 2010 తర్వాత పదవీ విరమణ చేసిన వారి కంటే ఎక్కువ కమ్యూటేషన్ కారణంగా ఎక్కువ మొత్తం పొందుతారు. కానీ వారి పింఛను నుండి వసూలు కాలం అలాగే ఉంది. ఇద్దరి రికవరీ కాలం మాత్రం 15 సంవత్సరాలే. నిజానికి పింఛను నుండి కమ్యూట్ చేయబడిన విలువ వడ్డీతో సహా 128 నెలలలోనే వసూలు చేయబడుతున్నా, ప్రభుత్వం 180 నెలల దాకా వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయమైనది, అహేతుకమైనది. అనేక రాష్ట్రాల్లో ఈ రికవరీ 12 నుండి 13 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. కేరళలో 12 సంవత్సరాలు, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో 13 సంవత్సరాలు. ప్రత్యేకంగా కేరళలో 12 సంవత్సరాల రికవరీ కొన్ని దశాబ్దాల క్రితం నుండి ఉంది. 5వ కేంద్ర వేతన కమిషన్ దశాబ్దాల క్రితమే రికవరీ కాలం 12 సంవత్సరాలు మాత్రమే ఉండాలని సిఫార్సు చేసింది.


### హైకోర్టు ఉత్తర్వులిచ్చినా...

దురదృష్టవశాత్తు ఇప్పటి వరకు భారత ప్రభుత్వం దీనిపై ఏ ఉత్తర్వులు వెలువరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఇతర సభ్యుల నేతృత్వంలోని రెండవ న్యాయ సంఘం కూడా రికవరీ కాలం 12 సంవత్సరాలు ఉండటం సమంజసమైనది, సహేతుకమైనది అని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా, కొంతమంది పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ మధ్య కాలంలో చండీగఢ్ హైకోర్టు 10 సంవత్సరాలు రికవరీ పూర్తిఅయిన పెన్షనర్స్ విషయాల్లో తదుపరి రికవరీ చేయడాన్ని నిలిపివేసే తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని ఆధారం చేసుకొని హర్యానా, పంజాబ్ ప్రభుత్వాలు 10 సంవత్సరాలు రికవరీ పూర్తి అయిన వారి పెన్షన్ నుండి తదుపరి ఉత్తర్వులు యిచ్చువరకు రికవరీని నిలుపుదల చేస్తూ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసింది.

### రికవరీ పీరియడ్ తగ్గించాల్సిందే!

మన రాష్ట్రంలో కూడా మన పెన్షన్ సంఘం జేఏసీతో పాటు చాలా ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాలు కూడా ప్రస్తుత రెండవ తెలంగాణ పే రివిజన్ కమిషనర్ గారికి పై వాస్తవ విషయాలను నివేదించడం జరిగింది. అట్లే సంబంధిత అధికారులకు, పెన్షనర్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల గ్రూపులలో కమ్యూటేషన్ రిస్టోరేషన్ రికవరీ పీరియడ్ తగ్గింపు విషయమై ఆయా రాష్ట్రాల్లోని కోర్టు కేసులు, మధ్యంతర ఉత్తర్వులు, దానిపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిం చడం జరుగుతున్నది. ఇది సహేతుకమైన డిమాండ్. అట్లే ప్రభుత్వంపై భారం పడనిది కూడా. కనుక అందరూ ఏకతాటిపై నిలబడి సానుకూలంగా సమస్యను పరిష్కరించుకోవలసి ఉంటుంది.

# త్యాగాల కుటుంబంపై ఇన్ని నిందలా



మీరే దేవత... మీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.. అంటూ ఆనాడు కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ కాళ్లమీద పడిన కేసీఆర్.. గంటల్లోనే మాట మార్చేశారు. దళితుడిని సీఎం చేస్తా.. అంటూ ప్లేటు ఫిరాయించారు. అందుకే కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు అది నోరా... మూసీలో కలిసే మోరా?.. అంటూ శాపనార్థాలు పెట్టారు. అధికారంలో ఉన్న పదేళ్లు అహంకారంతో విర్రవీగారు. తండ్రి సీఎం.. కొడుకు మంత్రి, బిడ్డ ఎంపీ, మేనల్లుడు మంత్రి. సడ్డకుని కొడుకు రాజ్యసభ ఎంపీ.. ఇలా కుటుంబంలో అరడజను పదవులు తీసుకున్నారు. కానీ దేశం కోసం ప్రాణాలను, పదవులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెడితే జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన ప్రధాని అయ్యే టైంకు కేటీఆర్ వయసెంత?... ఆయన స్థానమేంటి?.. ఇప్పుడు తెలంగాణతో ఆయనకేం సంబంధమని విమర్శిస్తున్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి ఆద్యుడు రాజీవ్‌గాంధీయే అంటూ తన తండ్రి ఓపెన్‌గా చేసిన కామెంట్లను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలి. రాష్ట్రాన్ని ఇస్తే చాలు... నాకు ఇంకేం అక్కర్లేదు... అంటూ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని వేనోళ్లతో కేసీఆర్ పొగిడిన మాటల్ని గుర్తుకు తెచ్చుకోవాలి. అధికారం పోగానే కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని తిట్టడం మొదలు పెట్టారు. వారికి ఆ స్థాయి, అర్హత ఉన్నదా? ప్రధాని స్థాయిలో రాజీవ్‌గాంధీ ఐటీ టెక్నాలజీని దేశంలో ఎంకరేజ్ చేయకుంటే కేటీఆర్ ఐటీ మంత్రి అయ్యేటోడా?

### త్యాగం... గాంధీ కుటుంబం డీఎన్ఏ!

దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ కుటుంబీకులు స్వంత ఆస్తుల్ని వదులుకున్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ రక్తాన్ని చిందించి ప్రాణాలను బలిపెట్టారు. రాజీవ్‌గాంధీ మరణం తర్వాత పదవులు తీసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నా గడ్డిపోచలాగా వదిలేసుకున్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావుకు అవకాశం ఇచ్చారు. 1990వ దశకం నుంచీ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు పదవులకు దూరంగానే ఉన్నారు. త్యాగం అనేది గాంధీ కుటుంబం డీఎన్ఏ. అబద్ధాలు, మోసం, అవినీతి కేసీఆర్ ఫ్యామిలీ డీఎన్ఏ. గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి ఈ కుటుంబానికెక్కడిది? దశాబ్దాల పాటు దేశాన్ని ఏలినా గాంధీ కుటుంబానికి సొంతిల్లే లేదు. పదేండ్లు రాష్ట్రంలో పవర్‌లో ఉన్న కేసీఆర్ కుటుంబానికి వందలాది ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు ఎట్లొచ్చాయి?

### ఇవన్నీ రాజీవ్‌గాంధీ క్రెడిట్!

మహిళలకు స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్లు, 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం, పంచాయతీరాజ్ చట్టాన్ని పటిష్టం చేసి గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులు పొందేలా చట్టబద్ధత కల్పించడం, 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించడం.. ఇవన్నీ రాజీవ్‌గాంధీ క్రెడిట్. దేశ సమగ్రత కోసం ప్రాణాలిచ్చాడు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠిస్తే తొలగిస్తామని, గాంధీభవన్‌కు పంపిస్తామని కేటీఆర్ అంటున్నాడు. ఆ విగ్రహాన్ని టచ్ చేసే దమ్ముందా? కేటీఆర్ లాగనే గులాబీ లీడర్లు కారుకూతలు కూస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులారా! తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మీ స్థాయి ఏంటో చూయించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీ ఔకాత్ (స్టేటస్) చూపించి కనీసం డిపాజిట్ కూడా రాకుండా చేసి గుండు సున్నా సీట్లు ఇచ్చారు. అయినా ఇంకా మీకు సిగ్గు రాలేదా?

### ఆ నైతిక హక్కు మీకేది?

దళితుడే తొలి ముఖ్యమంత్రి అంటూ బీరాలు పలికి మొదటి రోజే మోసం చేసిన కేసీఆర్ పదేండ్లూ దానికే అలవాటుపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్సీ.. ఇలా పదవులు పొంది రాష్ట్ర సంపదను నిలువునా దోచుకున్నారు. వేల కోట్ల రూపాయలు పోగేసుకున్నారు. వేలాది ఎకరాలను దిగమింగారు. వందలాది ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు కట్టుకున్నారు. రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు. భూమి లేని పేద దళిత కుటుంబాలకు మూడెకరాల సాగుభూమి అని మాట తప్పారు. పేదలకు ఇందిరమ్మ పంచిన లక్షల ఎకరాల అసైన్డ్ భూములనూ లాగేసుకున్నారు. రియల్టర్లకు క్విడ్ ప్రో క్రింద వాటిని అమ్ముకున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్, ఆయన వంద మాగధులు, కొంతమంది అధికారులు కలిసి అవినీతికి పాల్పడ్డారు. ఇన్ని ఘోరాలకు పాల్పడి ఇప్పుడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు వీరికి ఎక్కడిది?

### అందుకే ప్రజలు గద్దె దించారు..

నిఖార్సయిన తెలంగాణ వాదులు, ఆస్తులు పదవులు త్యాగం చేసిన నాలాంటి వారినెంతో మందిని నడి మధ్యలోనే గొంతు కోసి రాజకీయాల నుంచి గెంటేశారు. నీ కుటుంబ సభ్యుల కాళ్లు పట్టి నీ బాంచెన్.. అన్నవాళ్లనే పట్టించుకున్నావ్. ఉద్యమకారుల్ని దూరం పెట్టావు. కేసీఆర్... అందుకే నీకు ఈ గతి పట్టింది. తెలంగాణను జాగీర్ అనుకున్నావ్.. ఇష్టారాజ్యంగా పాలన సాగించావ్... ఎల్లకాలం నీవు, నీ కుటుంబమే పాలిస్తామనుకొన్నావ్... హైదరాబాద్ ప్రగతి భవన్ గడీ మొదలు అన్ని జిల్లాల్లో ఎస్సీ/ఎస్టీల అసైన్డ్ ల్యాండ్స్‌తో సహా అన్ని ప్రభుత్వ భూములనూ కబ్జా చేసుకుని ఫామ్ హౌజ్‌లు నిర్మించుకున్నావ్... అధికారాన్ని నీ స్వార్థానికే వాడుకున్నావ్...

### విగ్రహాన్ని టచ్ చేయి చూద్దాం!

రాజకీయాల్లో నేను నీకంటే సీనియర్‌ని. 1978లోనే నేను ఎంఎల్‌ఏను, ఆ తర్వాత మంత్రిని. మళ్లీ 1983లో నేను ఎమ్మెల్యేగా గెలిచాను. నువ్వేమో ఫుల్ వేవ్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ టికెట్ మీద పోటీచేసి ఓడిపోయావు. అప్పుడు నీ పరిస్థితి ఇప్పటి తరానికి తెలియకున్నా నాలాంటి చాలా మందికి తెలుసు. ఈ రోజు ఇన్ని లక్షల కోట్ల సొమ్ము, వేలాది ఎకరాల భూములు నీకెక్కడినుండి వచ్చాయి? ఉద్యమం తర్వాత దశాబ్దకాలంగా నాలాంటివాళ్లకు, ఉద్యమకారులకు నిద్రాహారాలు లేకుండా చేశావ్. ఇప్పుడు ఎన్నికల్లో ఓటమితో ఫామ్ హౌజ్‌కు పరిమితమయ్యావు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి మూడేండ్ల క్రితం బాధ్యతలు తీసుకున్ననాడే కేసీఆర్‌ను గద్దె దింపుతానంటూ గజ్వేల్ వేదికగా ఛాలెంజ్ చేశారు. రేవంత్ పీసీసీ చీఫ్ అయిననాడే కేసీఆర్‌కు సరైన మొనగాడు అని ఓపెన్‌గానే అన్నాను. ఇప్పుడు అదే నిజమైంది. దాన్ని 2023 డిసెంబరులో సాకారం చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని టచ్ చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలే చూసుకుంటారంటూ తాజాగా హెచ్చరించారు. దీన్ని కేసీఆర్, కేటీఆర్ గమనంలోకి ఉంచుకుంటారనే ఆశిస్తున్నా..